పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 80 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 21-6-2026 పేజీలు 12 వెల 5/-

## రైతుల సమస్యలను పరిష్కరించడంలో
# ప్రభుత్వం విఫలం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ఆదిలాబాద్, జూన్ 20 మీడియా టుడే**
జొన్న పంటను విక్రయించలేక మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు నుగురే పాండురంగ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం ఆదిలాబాద్ జిల్లాకు చేరుకున్నారు. రైతు కుటుంబానికి అండగా నిలిచి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. పొన్న గ్రామానికి వెళ్తున్న క్రమంలో నేరడిగొండ వద్ద కేటీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

బోథ్ నియోజకవర్గ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాగతం తెలిపారు. కేటీఆర్ రాకతో ఆ ప్రాంతంలో రాజకీయ సందడి నెలకొంది. జొన్న పంటకు సరైన ధర లభించకపోవడం, విక్రయించడంలో ఎదురైన ఇబ్బందుల కారణంగా రైతు పాండురంగ్ తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకు న్నట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, రైతు కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించేందుకు కేటీఆర్ ముందుకు వచ్చారు. పొన్న గ్రామానికి చేరుకున్న అనంతరం కేటీఆర్ బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. రైతు మరణానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించడంతో పాటు కుటుంబానికి పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించ నున్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కొనుగోలు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేస్తున్నారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు కుటుంబానికి న్యాయం జరగాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. రైతుల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది.

## కార్మికుల సమస్యలపై
# కవిత ఆగ్రహం

డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వానికి నెల గడువు
భూపాలపల్లిలో జెండా పండుగ కార్యక్రమం
కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం



**భూపాలపల్లి, జూన్ 20 మీడియా టుడే**
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ ఖని-5 గని వద్ద కార్మికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా కార్మికులతో నేరుగా మాట్లాడిన ఆమె, డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం నెల రోజుల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## టీఎంసీ నిధులు
# 440 కోట్లు ఫ్రీజ్



**కోల్‌కతా, జూన్ 20: మీడియా టుడే**
పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత నిలువునా చీలిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన రూ.440 కోట్ల నిధులను పోలీసులు స్తంభింపజేశారు. పార్టీకి బ్యాంకు ఖాతాల్లో రూ.676.11 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. అయితే, అసలైన టీఎంసీ తమదేనని, పార్టీ గుర్తుతో సహా ఆస్తులు కూడా తమకే దక్కుతాయని చీలిక వర్గం వాదిస్తోంది. రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని ఈ చీలిక వర్గానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ఈ నిల్వలను స్తంభింపజేయాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సొమ్ము అక్రమ మార్గాల ద్వారా సేకరించినదని, దానిని ఎవరెవరి నుంచి ఎలా సేకరించారో దర్యాప్తు నిర్వహించాలని కోరారు. వెంటనే స్పందించిన పోలీసులు మూడు బ్యాంకుల్లో ఉన్న రూ.440 కోట్లను శనివారం ఫ్రీజ్ చేశారు. ఇకపై ఈ డబ్బును బ్యాంకు ఖాతాల నుంచి తీసుకోవటం, ఇతర ఖాతాలకు మళ్లించటం కుదరదని చెప్పారు.

# రేపు ఢిల్లీకి వస్తున్నా

రెండు రోజులు అక్కడే ఉంటా
రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించండి
ఆ వివరాలను వీలైనంత త్వరగా తెలపండి
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ లేఖ



**హైదరాబాద్, జూన్ 20 మీడియా టుడే**
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించేందుకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం కిషన్‌రెడ్డికి మరోసారి లేఖ రాశారు. మెట్రో ఫేజ్-2 విస్తరణకు సంబంధించి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా జోక్యం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 16న రాసిన లేఖనూ తాజా లేఖలో ప్రస్తావించారు. ఈ నెల 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనకు వస్తున్నానని, ఈ సందర్భంగా రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యంఉందని లేఖలో సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్ అంశాలు సత్వరం పరిష్కారం కావాలని అభిలషించారు. అశ్వినీ వైష్ణవ్‌కు మెట్రోకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా వివరిస్తానని, చర్చలకు అవసరమైన.. సంబంధిత ఒప్పందాలు, ఇతర పత్రాల ప్రతులను కూడా వెంట తీసుకువస్తానని తెలిపారు.

# హైదరాబాద్‌లో బ్రిక్స్ సమావేశం

**హైదరాబాద్, జూన్ 20 మీడియా టుడే**
ప్రపంచంలోని ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల కూటమి బ్రిక్స్‌కు సంబంధించిన కీలక సమావేశం హైదరాబాద్‌లో జరగనుంది. బ్రిక్స్ యాంటీ-కరప్షన్ వర్కింగ్ గ్రూప్(ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశాన్ని ఆగస్టు 4,5 తేదీల్లో నగరంలో నిర్వహించేందుకు కేంద్ర ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వశాఖ ఏర్పాట్లు ప్రారంభించింది. సమావేశ నిర్వహణ కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థల నుంచి టెండర్లు కూడా ఆహ్వానించింది. ఈ సమావేశాల్లో అవినీతి నిరోధం, అక్రమ ఆస్తుల గుర్తింపు, అంతర్జాతీయ సహకారం, పారదర్శక పాలన తదితర అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.





- విత్తన సరఫరా నుంచి మార్కెటింగ్ దాకా..
- అడుగడుగునా రైతులకు సర్కారు సాయం
- మాటిచ్చినట్టే 'అన్నదాత-సుఖీభవ' అమలు
- 46.86 లక్షల ఖాతాల్లో 3,125 కోట్లు జమ
- యుద్ధం వేళ ఆక్వా రైతులను ఆదుకున్నాం
- తోతాపురి టన్నుకు రూ.4,000 సాయం
- ఎరువుల విపరీత వాడకంతో అనర్థాలెన్నో..
- ప్రకృతి సాగుతో ఖర్చు తక్కువ.. ఆరోగ్యమూ..
- చిలకలూరిపేటలోని లింగంగుంట్లలో సీఎం చంద్రబాబు నాయుడు

# అన్నదాతకు అండ

**చిలకలూరిపేట, జూన్ 20: మీడియా టుడే**
రాష్ట్రంలో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విత్తన సరఫరా దగ్గర నుంచి మార్కెటింగ్ వరకు ఎక్కడా రైతులు నష్టపోకుండా గత రెండేళ్లుగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. బటన్ నొక్కి 46.86 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.3,125 కోట్లు జమ చేశారు. 'నా జీవితంలోనే అత్యంత ఆనందకరమైన రోజు ఇది' అని ఈ సందర్భంగా చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం కిసాన్ కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ కింద రూ.5,000...మొత్తం రూ 7,000 రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇందులో కేంద్రం వాటా రూ.782 కోట్లు, రాష్ట్రం వాటా రూ.2,343 అని, రెండూ కలిపి రూ.3,125 కోట్ల కోసం బటన్ నొక్కాం." అని ఆయన వివరించారు. కూటమి చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలతో పాటు గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్నీ ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు. ఆ రోజు 12,500 ఇస్తామని చెప్పి.. రూ.7,500 మాత్రం రైతులకు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని వైసీపీపై ఆయన ధ్వజమెత్తారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళుతున్నామని తెలిపారు. "ఒకప్పుడు ధాన్యం అమ్మితే ఆరు నెలలకు కూడా డబ్బులిచ్చేవారు కాదు. ఈ రోజు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి." అని తెలిపారు. లేబర్ ఖర్చు, వ్యవసాయం ఖర్చులు పెరుగుతుండగా, ఆదాయం తగ్గుతోందని, అందుకే యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని వ్యాఖ్యానించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
# చేయాల్సిందే

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిరసన..
న్యాయం జరిగే వరకు జంతర్ మంతర్ వీడబోమని ప్రకటన



**న్యూఢిల్లీ, జూన్ 20 మీడియా టుడే**
నీట్ పేపర్ లీకేజీకి, విద్యార్థుల మరణాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మరోసారి డిమాండ్ చేసింది. శనివారం జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన చేపట్టింది. 'థాలీ బజావో' పేరిట చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, భారీ సంఖ్యలో విద్యార్థులు, మద్దతుదారులు తరలివచ్చారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడాలని విద్యార్థులు నినాదాలు చేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపు మేరకు మద్దతుదారులు ప్లేట్లు, స్పూన్లు తీసుకొచ్చి వాటిని మోగిస్తూ తమ నిరసన తెలిపారు. అయితే ధరేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు తాము జంతర్ మంతర్‌ను వీడబోమని వారు ప్రకటించడంతో వందలాదిగా పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు.

## 9.44 కోట్ల రైతులకు..
# 18,880 కోట్లు

పీఎం కిసాన్ 23వ విడత నిధుల విడుదల
బెంగాల్ నుంచి విడుదల చేసిన ప్రధాని మోదీ

**కోల్‌కతా, జూన్ 20: మీడియా టుడే**
దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం నిధులు విడుదలయ్యాయి. బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. పీఎం కిసాన్ 23వ విడత కింద మొత్తం రూ.18,880 కోట్లను ఒకేసారి విడుదల చేశారు. 2019లో ప్రారంభమైన ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) కింద ఏటా మూడు దఫాలుగా రూ.2,000 చొప్పున మొత్తం రూ.6,000 కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇప్పటివరకు రూ.4.46 లక్షల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. 23వ విడతలో బెంగాల్‌లో 45.35 లక్షలకు పైగా రైతులకు రూ.907 కోట్లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తాజా నిధులను కలుపుకొని బెంగాల్‌కు ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.15,000 కోట్లు అందజేసినట్లు పేర్కొంది.

## నాగపూర్ విద్యార్థికి
# అబుదాబి సెంటర్

నీట్ రీ ఎగ్జామ్ ప్రక్రియలో విచిత్రం
సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు
సవరించి మళ్లీ హాల్ టికెట్ విడుదల చేసిన ఎన్‌టీఏ.. నేడే నీట్ రీ ఎగ్జామ్



**న్యూఢిల్లీ, జూన్ 20: మీడియా టుడే**
నీట్ పరీక్ష రాయనున్న మహారాష్ట్రలోని నాగపూర్‌నకు చెందిన ఓ విద్యార్థికి యూఈఏలోని అబుదాబిలో పరీక్షకేంద్రాన్ని కేటాయించటం కలకలం రేపింది. అబ్దుల్లా తాలిబ్ అనే విద్యార్థి పరీక్షకేంద్రం ఎంపికల్లో నాగపూర్, వార్ధా, బండారా నగరాల పేర్లను తన దరఖాస్తులో పేర్కొన్నాడు. అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకున్నప్పుడు.. ఈ మూడింటిలో ఏదీ కాకుండా అబుదాబిలోని ఓ పరీక్షకేంద్రాన్ని కేటాయించటం చూసి దిగ్భ్రాంతి చెందాడు. దీనిపై అబ్దుల్లా తండ్రి డాక్టర్ మహమ్మద్ తాలిబ్.. పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దృష్టికి తీసుకువెళ్లారు. సాంకేతిక తప్పిదంతో ఈ పొరపాటు జరిగిందని ఎన్‌టీఏ అధికారులు అంగీకరించారు. తర్వాత నాగపూర్‌లోనే ఒక కేంద్రాన్ని విద్యార్థికి కేటాయిస్తూ మళ్లీ హాల్ టికెట్ విడుదల చేశారు. అయితే, ఈ అంశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు ఎన్‌టీఏ పనితీరుపై మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ.. మన విద్యార్థుల భవిష్యత్తుతో జూదం ఆడటం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో విద్యావ్యవస్థ ధ్వంసమైపోయిందని, ఇది ఒక తరం విద్యార్థుల డబ్బులు, సమయం, మానసిక ప్రశాంతతను దోపిడీ చేయటమేనంటూ నిప్పులు చెరిగారు. మరోవైపు, నీట్ విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన జతిన్ కుమార్ అనే విద్యార్థి ఇంట్లో తన గదిలో ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. ఆదివారం నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో ఎన్‌టీఏ శనివారం దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించింది. దేశవిదేశాల్లో నిర్వహించే ఈ పరీక్షకు 22.79 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. గత నెలలో నిర్వహించిన నీట్ పరీక్ష.. ప్రశ్నపత్రాల లీకేజీతో రద్దయిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వంపై, ఎన్‌టీఏపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో ఈసారి రీఎగ్జామ్‌కు గతంలో ఎన్నడూ లేని 2లక్షల మందికిపైగా సిబ్బంది భద్రతా విధుల్లో పాలుపంచుకుంటున్నారు.

## దేశ విభజన వేళ బెంగాల్‌ను పాక్‌లో కలిపేందుకు కాంగ్రెస్ యత్నం



**కోల్‌కతా, జూన్ 20: మీడియా టుడే**
దేశ విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ బెంగాల్ మొత్తాన్ని పాక్‌లో కలిపేందుకు యత్నించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. విద్రోహ శక్తుల ముందు ఆ పార్టీ మోకరిల్లిందన్నారు. అయితే కాంగ్రెస్ ఎన్ని కుయుక్తులు పన్నినా బెంగాల్ అనేక కష్టాలకు ఓర్చుకుని, పోరాట స్ఫూర్తితో తన ఉనికిని కాపాడుకుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ అవతరణ దిన వేడుకల్లో భాగంగా హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. గత ప్రభుత్వాలు బెంగాల్‌ను చొరబాటుదారులకు సురక్షిత కేంద్రంగా మార్చాయని, దుష్పరిపాలనతో అభివృద్ధికి దూరం చేశాయన్నారు.

# అత్యంత పాదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ

**అధికారులను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఎఎస్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సిఇఓ) శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఎఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ సన్నాహక చర్యలపై శు క్రవారం అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించేందుకు భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఐజుూం, జు=ూ అధికారులు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు (దీూం), బూత్ స్థాయి ఏజెంట్లు (దీూం) స్వచ్ఛంద కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో కనీసం వారానికి ఒకసారి సమీక్షా సమావేశాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపట్టాలి.గణన ఫారం (Enumeration Form - EF) నింపడం, పంపిణీ, సేకరణ , డేటా అప్‌లోడ్ ప్రక్రియలపై దీూలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి.తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs), కరపత్రాలు (Pamphlets), స్థానిక అవగాహన కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి. పారదర్శకతను నిర్ధారించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి.ఎస్ ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు, గ్రామ పంచాయతీలు, ఇతర భాగస్వామ్య వర్గాలను భాగస్వామ్యం చేయాలి.పైన సూచించిన మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తే ఓటర్ జాబితా రూపకల్పనకు సంబంధిత అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కమిషనర్, జీహెచ్ఎంసీ డ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లా కలెక్టర్లు డ జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు పాల్గొన్నారు. ఉప ప్రధాన ఎన్నికల అధికారి (FAC), నోడల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్ (ఌ), సంబంధిత సిబ్బంది హాజరయ్యారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :** కరీంనగర్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం బెజ్జంకి మండలం దేవక్కపల్లి, పోతారం, పెరుకబండ గ్రామాల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో అవసరమన్నారు. ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల మధ్య కనెక్టివిటీ పెంచడంతో అభివృద్ధికి బాట వేయడమేనని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో దేవక్కపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల వెంకటలక్ష్మి-రాజయ్య,పోతారం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి,పెరుకుబండ సర్పంచ్ కర్రావుల స్వప్న, ఆయా గ్రామాల పార్టీ ధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు పంజాల అజయ్, కె.బాబు,కె.తిరుపతి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు సర్పంచులు, పార్టీ గ్రామాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పరామర్శలుబెజ్జంకి మండలం పాపన్నపల్లి, బెజ్జంకి ఎక్స్ రోడ్డు, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతులకు నివాళులర్పించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20** అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహిం చారు. యోగా శిక్షకురాలు, శిశుమందిర్ పూర్వ విద్యార్థిని దండె ప్రియాంక విద్యార్థులు, ఆచార్యులతో కలిసి సూర్యనమస్కారాలు, వివిధ ఆసనాలు, ప్రాణాయామం చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ యోగా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు.మాతాజీలు, ఆచార్యులు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించి, ప్రతిరోజూ యోగా సాధన చేయాలని ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని పెంపొందించడమే ఈ దినోత్సవం లక్ష్యమని, పాఠశాలలో ప్రతిరోజూ విద్యార్థులతో యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు.


**"నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో**

# సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

**గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి**

**గంబిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధి లో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారునేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికా రులు, సిబ్బంది గ్రామా లను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియ మాలు గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు.గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



# మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం

**-డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యంగా సమష్టిగా కృషి చేద్దాం:**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :** మత్తు పదార్థాలు , మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని పేర్కొన్న ఆమె, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు, గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి విద్యార్థులతో పోస్టర్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, విద్యాసంస్థలను సందర్శించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 26న ర్యాలీలు, గ్రామ సభలు, డ్రగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మానవతా సేవలో జిల్లా పోలీసు శాఖ

**"మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ**

**వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :** గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు,అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బియ్యం,కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారుసమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధుల సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు అవసరమైన వారికి సేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ వృద్ధాశ్రమ సభ్యులు ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించినదయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి జూన్ 20 మీడియా టుడే ప్రతినిధి** నేలకొండపల్లిమండల పరిధిలోని కొరట్లగూడెం గ్రామానికి చెందిన రాసంశెట్టి రామారావు-లక్ష్మీ ల కుమారుడి వివాహం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం శాంతినగర్ఎస్ వి ఎస్ పంక్షన్ హాల్లో శనివారంజరిగింది.వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలనుబహుకరించివధూవరులు తేజ-హంపిరెడ్డి లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన తుంబూరు దయాకర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొడాలి గోవింద రావు.మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములుగారు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధికారప్రతినిధిబచ్చలకూరి నాగరాజు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని తదితరులుపాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యం సహించం

**- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి బీఆర్ఎస్**

**నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా బ్యూరో జూన్ 20, మీడియా టుడే.** ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం "అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేస్తాం" అనే ధోరణితో వ్యవహరించడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందని విమర్శించారు. తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా నిలబెట్టిన రైతాంగానికి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారిని అనిశ్చితిలోకి నెట్టడం బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సాగుభూమి విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, రైతులకు అందించిన ప్రోత్సాహకాలు, సాగునీటి సౌకర్యాలు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల కారణంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఒకప్పుడు పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటల ఉత్పత్తి సాధించిన తెలంగాణ రైతులు నేడు విద్యుత్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ములుగు నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, మిర్చి, చిరుధాన్యాలు ప్రధాన పంటలుగా సాగవుతున్నాయని, ముఖ్యంగా వరి రైతులకు ప్రభుత్వం స్పష్టమైన కొనుగోలు విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వకుండా పంటలు పండించొద్దు, మార్కెట్ చేసుకోండి అని చెప్పడం ద్వారా ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకుంటోందని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా రైతులకు విస్తృతంగా సహాయం అందించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ సమస్యలు మరింత పెరిగాయని విమర్శించారు.రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నువ్వులు, చిరుధాన్యాలు సహా అన్ని పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించి, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వం రైతులకు పూర్తి హామీ ఇచ్చే వరకు ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, పార్టీ నాయకులు వేములపల్లి బిక్షపతి, జగదీష్, బైకాని సాగర్, కోయిల లక్ష్మి, కోగిల మహేష్, గొర్రె సమ్మయ్య, అబ్బాపూర్ ఉపసర్పంచ్ అన్న తిరుపతి, బైకని ఓదెలు, కోళ్ల వెంకన్న, మాదారి రామయ్య, మెర్గు సంతోష్, ముంజల బిక్షపతి, ఈసం రామ్మూర్తి, విజయరామ్ నాయక్, దూడబోయిన శ్రీనివాస్, కొడపాక మహేందర్, మాదం సాగర్, ఆకుతోటి చంద్రమౌళి, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్ధు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలలుకాంగ్రెస్పార్టీకిఓట్లేసిరేవంతునుసీఎం చేస్తేమాలజాతికితీరనిఅన్యాయం చేసిండు

**నేలకొండపల్లిమండలమాలమహానాడుఅధ్యక్షుడుబట్టపోతులప్రకాశం**

**నేలకొండపల్లి జూన్ 20 మీడియా టుడే ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రేవంత్ రెడ్డిని గెలిపిస్తే ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత. మాలలకు తీరని అన్యాయం చేశారని నేలకొండపల్లి మండల మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం తీవ్ర ఆవేదనవ్యక్తంచేశారు.వర్గీకరణ, రోస్టర్ పాయింట్చేసిఅసంబద్ధంగా విభజించారని.ఆయన తీవ్రంగా ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలవచ్చిన15నోటిఫికేషన్లలో మాల కులానికి చెందిన వారికి కనీసం ఒక్క ఉద్యోగం కూడా రాలేదని ప్రకాశం వెల్లడించారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనఈనెల26 తారీకున ఉన్న కారణంగా,ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు కార్యకర్తలు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెమోరాండం ఇవ్వాలని ప్రకాశంపిలుపునిచ్చారు.జిల్లాలోఉన్నప్రతిఒక్కరూఇది ముఖ్యమైన విషయంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన మాలలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివారం సాయంత్రం5గంటలకు అంబేద్కర్ భవన్లో సన్నాహాక సమావేశాన్ని జరుగుతుందని మిత్రులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు .

# పోక్సో కేసులో బండి భగీరథ్ కు మధ్యంతర బెయిల్ మంజూరు : మల్కాజిగిరి కోర్టు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20**
సెమిస్టర్ పరీక్షలు ఉన్నందున పరీక్షలకు హాజరయ్యేందుకు భగీరథ్ కు తాత్కాలిక బెయిల్ ఈ నెల 26 వరకు మంజూరు చేసినట్లు తెలిసింది.రెండు వారల క్రితం పోక్సో కేసులో భగీరథ్ ను పోలీసులు అరెస్ట్ చేసారు.కేసు నమోదు తర్వాత అరెస్ట్ భయంతో పరారైన భగీరథ్ ముందస్తు బెయిల్, లేదా అరెస్ట్ తరువాత మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థిస్తూ తన న్యాయవాదుల ద్వారా హై కోర్టు ను ఆశ్రయించాడు. అయితే ఈ పిటిషన్ ను విచారించిన హై కోర్టు వెకేషన్ కోర్టు..బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.దీంతో భగీరథ్ ను పోలీసులు అరెస్ట్ చేసారు. అయితే తామే పోలీసులకు అప్పగించామని భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి మీడియాకు తెలిపారు.మొత్తం మీద ఇపుడు భగీరథ్ కు ఇంజనీరింగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు జూన్ 26 వరకు కోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది.

# అంగన్వాడిలపనిభారాన్ని తగ్గించాలనిసిఐటియు ఆధ్వర్యంలో ధర్నా





**నేలకొండపల్లి జూన్ 20 మీడియా టుడేప్రతినిధి**
ఫ్రీప్రైమరీవిద్యనుఅంగనవాడికేంద్రాలకుఅప్పగించాలనికేంద్ర రాష్ట్రప్రభుత్వాలుచూస్తున్నాయని దీంతో అంగన్వాడీలపై పని భారం పెరుగుతుందని దీనిని నిరసిస్తూశనివారం.నేలకొండపల్లిలోని మండల తాసిల్దార్.మండల అభివృద్ధిఅధికారికార్యాలయం. మండలవిద్యాశాఖఅధికారులకార్యాలయాలముందు అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరరావు. అంగన్వాడి టీచర్ల సంఘం జిల్లా నాయకురాలు కోటేశ్వరి. మాట్లాడుతూ. అంగన్వాడీలపై పెంచుతున్న పని భారాలు తగ్గించాలని వారు కోరారు.

# పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పర్మిషన్ లేని చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థ పుస్తకాలు సీజ్ చేసిన విద్యాధికారులు**

**-పల్లగొర్ల మోడీ రాందేవ్ బాబా**









యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూళ్లు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న ట్రినిటీ విద్యాసంస్థలు 1స్కూలుకు పరిమిషన్ ఉంటే 3 స్కూలు నడుపుతున్నారు పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు యదేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్నారు ట్రినిటీ విద్యాసంస్థ యజమాన్యం విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తేనా ఎనక అధికారులు ఉన్నారు పర్మిషన్ లేకుండా స్కూల్ నడుపుతా అంటున్నారు ట్రినిటీ స్కూల్ యజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతున్నారు ఇదే విషయంపై డి ఈ ఓ కి బీసీ సంఘం నాయకులు విషయం తెలియజేస్తే ఎంఈఓ గురువయ్య వారి బృందాన్ని పంపి పర్మిషన్ లేని ట్రినిటీ స్కూల్ ను అందులో దొరికిన బుక్స్ ను సిజ్ చేసి సీల్ విధించడం జరిగింది.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు పర్మిషన్ లేకుండా విద్యార్థులజీవితాలతో ఆటలాడుతున్నాయి ప్రవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నామ్స్ ప్రకారం పర్మిషన్ లేకుండా,బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా శానిటైజర్ మరియు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా యదేచ్ఛగా పుస్తకాలను ఫిట్నెస్ లేని బస్సులు నడుతూ విద్యార్థుల జీవితాలతో ప్రవేట్ స్కూల్లు ఆటలాడుతున్నాయా బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లెన్స్ ఉన్న అవి పెడచెవినపెట్టి కాయ కష్టం చేసి సంపాదించుకున్న పేదల సొమ్మును దోచుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీపట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులుకల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ మనీల్,ఎడ్ల మహాలింగం,నిరంజన్ గౌడ్,మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అనంతగిరి జూన్ 20 మీడియా టుడే–**
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని అంగనవాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, రైతులు, యువత, మహిళల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం చైర్మన్ శీలం నాగేంద్రబాబు, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు, వార్డు మెంబర్ సూరయ్య, చెరువు డైరెక్టర్లు గుండ్లపల్లి రామారావు, వేముల గోపయ్య, రెడ్డబోయిన ఉపేందర్, పిట్టల రాముడు తదితరులు పాల్గొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, ప్రజల ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# దోసపాటి వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

**- తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా అభినందనలు**


**మణుగూరు,జూన్ 20( మీడియా టుడే):**
తిరుమల తిరుపతి దేవస్థానం సమీపంలో నిర్మించనున్న తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఎస్‌కేటీ గ్రూప్ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావును ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శనివారం గుట్టమల్లారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా దోసపాటి వెంకటేశ్వరరావు ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఉచిత అంతిమ రథయాత్ర సేవ, ప్రజల సౌకర్యార్థం బల్లల ఏర్పాటు, మండలంలోని పలు ఆలయాలకు ప్రధాన దాతగా సేవలందిస్తున్న ఆయనకు తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించగా, పుర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి శ్యామ్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పుట్టిన పిల్లలకు 20వేల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్

**ముత్తంగిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..**

**తెల్లాపూర్ జిహెచ్ఎంసీ సిబ్బందికి నిత్యావసరాలు పంపిణీ..**





**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 20 :**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ముత్తంగి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, సేవా కార్యక్రమాలతో మిన్నంటాయి. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. కేవలం కేక్ కటింగ్స్, హంగామా వంటి ఆడంబరాలకు పోకుండా, సమాజంలోని అట్టడుగు వర్గాలకు, నిరుపేదలకు అండగా నిలిచేలా పలు వినూత్న సేవా కార్యక్రమాలను చేపట్టడం ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నీలం మధు ముదిరాజ్ తన అపారమైన ఉదారతను చాటుకుంటూ పసికందుల భవిష్యత్తుకు భరోసా కల్పించారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ( జూన్ 17 వ తేది ) రోజు జన్మించిన పసికందులకు వారి భవిష్యత్తు భద్రత కొరకు ప్రతి సంవత్సరం లాగే ఈ సారికూడా తలా 20 వేల రూపాయల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్ చెక్కు లను అందజేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ప్రసవాలు చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సాయం కొండంత అండగా నిలిచింది. అదేవిధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అహర్నిశలు శ్రమిస్తున్న జీహెచ్ఎంసీ సఫాయి కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం వారి కుటుంబాలకు అవసరమైన నిత్యవసర వస్తువుల కిట్లను నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగస్వాములవుతున్న కార్మికులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశంలో ద్వేషాన్ని తొలగించి, ప్రేమాభిమానాలను నింపడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ గారు 'భారత్ జోడో యాత్ర' చేపట్టారని, ఆయన ఆశయాలు, త్యాగాలు దేశ యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. దేశ రక్షణే ధ్యేయంగా, పేదల గొంతుకగా ఆయన నిరంతరం పోరాడుతున్నారని భావోద్వేగంగా మాట్లాడారు. రాహుల్ గాంధీ పుట్టినరోజున పేద ప్రజలకు, కార్మికులకు సేవ చేయడం ద్వారా ఆయనకు నిజమైన జన్మదిన కానుక ఇస్తున్నామని, పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పసికందుల భవిష్యత్తుకు చిన్న సాయం అందించడం, అలాగే ఎండనక వాననక కష్టపడే మన జీహెచ్ఎంసీ కార్మికులను ఆదుకోవడం తమకు దక్కిన అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు. రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజల పక్షాన నిలబడి మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నీలం మధు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, సంగన్నగారి గోపాల్, నరసింహ రెడ్డి, వెంకటేష్ నాయక్, రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్ రెడ్డి, మణికంఠ, సందీప్ గౌడ్, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి, అశోక్ ముదిరాజ్, మధు పంతులు, గడ్డ యాదయ్య, గుండ్ల మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి,గోపాలకృష్ణ, సందీప్ యాదవ్, దశరథ్,ప్రవీణ్, విఠల్, రంజిత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొనారు.

# విద్యార్థుల ఆత్మబంధువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి**

**438 మంది 10వ తరగతి ప్రతిభావంతులకు సైకిళ్ల పంపిణీ**

**35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల కొనుగోలు..**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 20 :**
పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని ఆరంభించారు. పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి 2025 – 2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన 438 విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ చేపట్టారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేటు పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణా తరగతులతో పాటు పరీక్షా సామాగ్రి పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అనంతరం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు సైతం పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి వినూత్నంగా సైకిల్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకు న్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్ చెరు ని యోజ కవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళు కొనుగోలు చేసి అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు పదో తరగతి జీవితం మలుపు తిప్పే కీలక దశ అని పేర్కొన్నారు. పదో తరగతిలో సాధించే ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది అవుతాయని, లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్ కోసం తమవంతు సహకారం అందిస్తూనే ఉంటామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విద్యార్థులకు ఆత్మబంధువుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



# సీఎం సహాయనిధి పేదల పాలిట పెన్నిధి ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 20:**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన మంద ముత్తయ్య అత్యవసర శస్త్ర చికిత్సల నిమిత్తం 2,50,000/–రెండు లక్షల యాభై వేల రూపాయల సీఎం సహాయ నిధిని అందించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మంద ముత్తయ్య మాట్లాడుతూ ఆపదలో ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి గూడూరు కాంగ్రెస్ పార్టీ పెద్ద మనుషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్,ఉప సర్పంచ్ జానాసత్యనారాయణగ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్ధం వాస్తవరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 20:**
తెలంగాణ క్రాంతి దళ్ ఆధ్వర్యంలో మన ఊరు బడిని మనమే కాపాడుకుందాంరౌండ్ టేబుల్ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా తేదీ 21:06:2026 ఆదివారం ఉదయం11:30 గంటలకు స్థలం తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నియర్ బై హైదరాబాద్ చౌరస్తాప్రియమైన గ్రామ ప్రజలరా తల్లిదండ్రుల రా మన ఊరు ప్రభుత్వ పాఠశాల మన పిల్లల భవిష్యత్తు కు పునాది పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మన బడులను కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తుంది తక్షణమే మూసివేత దిశను వెనుక కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాంమనబడి అభివృద్ధి కోసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి ప్రతి సబ్జెక్టు కు ఒక్క ఉపాధ్యాయులను నియమించాలి ప్రతి ప్రభుత్వ బడుల లో ఆయాలను స్కవెంజర్ లను నియమించాలి విద్యార్థుల సంఖ్యకు సరిపడే బెంచీ లను డిస్కులు ఏర్పాటు చేయాలి.తగినంత సంఖ్యలో గదులను నిర్మించాలి.శుభ్రమైన త్రాగు నీరు ను ఏర్పాటు చేయాలి.బాలురు బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లను నిర్మించాలి.డిజిటల్ బోధనకు టీవీలను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి.ఇంటర్నెట్ స్మార్ట్ క్లాస్ లను సదుపాయాలను కల్పించాలి,పాఠశాల భవన్ భద్రంగా ఉండాలి ప్రహరీ గోడ గేటు ఉండాలి అగ్ని భద్రత ఏర్పాటుచేయాలి,పిల్లల ఆటలు వ్యాయామానికి స్థలం ఉండాలి,ప్రత్యేకమైన వంటగది భోజనం చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలి, పాఠశాలప్రాంగణంలో మొక్కలు పచ్చదనం ఉండాలి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని,తెలంగాణ క్రాంతి దళ్ డిమాండ్ చేస్తున్నంమన ఊరు బడి మన అందరి బాధ్యత చదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుందాం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లకోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాం మన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్ బడి ఉంటేనే ఊరు కి వెలుగుఉంటుందిమన ఊరు బడిని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం తెలంగాణ క్రాంతి దళ్,వ్యవస్థాపక అధ్యక్షులు డా సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ

## రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన “వన మహోత్సవం” కార్యక్రమం



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 20**
రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంబి ంచిన “వన మహోత్సవం” కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం కొత్తకోట మండలం ఖానాయపల్లి, అమడబాకుల గ్రామపంచాయతీలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలు మరియు నర్సరీలను సందర్శించిన అదనపు కలెక్టర్, పాఠశాలల్లో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. పాఠశాలల నిర్వహణ తీరును సమీక్షించి విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అదనంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణపై వివరాలు తెలుసుకుని, మొక్కలను నాణ్యతతో పెంచాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,7 సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది

# గిరిజన విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయాలి

**ఐటిడిప పీఓ బి. రాహుల్ - ఆశ్రమ పాఠశాలలు, జీపీఎస్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ.**

**- విద్యతో పాటు కళలు, క్రీడలపై మక్కువ పెంపొందించాలని సూచన.**



**భద్రాచలం,జూన్20( మీడియా టుడే):**
విద్యార్థినీ, విద్యార్థులు తమ సాధారణ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకుని జీవితంలో సమర్థవంతంగా వినియోగించు కోవాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆచార్య జాన్ మిల్టన్ సూచించారు.గురువారం కళాశాలలో నిర్వహించిన ‘అన్న-అక్క మెంటర్‌షిప్’ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదవ సెమిస్టర్‌లో భాగంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సురక్షితమైన డిజిటల్ వాతావరణం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.జూన్ 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.వి. రావు, డాక్టర్ శ్రీలత, రమేష్ నోడల్ అధికారులుగా వ్యవప ారిస్తున్నట్లు వెల్లడించారు .ప్రస్తుతం విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని, డిజిటల్ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలని ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ హవిలా, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెట్రో రిఫ్లెక్టివ్ టేప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య.**

**క్యూఆర్ కోడ్ నిబంధనతో వాహనదారులపై అదనపు భారం**

**నిబంధనలు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 20(మీడియా టుడే):**
రెట్రో రిఫ్లెక్టివ్ టేప్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, క్యూఆర్ కోడ్ నిబంధన పేరుతో వాహనదారులపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపడం తగదని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెంలోని ఆర్టీఏ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోటారు వాహన చట్టంలో లేని నిబంధనలను కొత్తగా చేర్చి ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా రవాణా శాఖ వ్యవహరిస్తోందని ఆరోపించారు. గతంలో వాహనదారుల ఆందోళనలతో వెనక్కి తగ్గిన అధికారులు, ప్రస్తుతం గుట్టుగా అదే విధానాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు.సాధారణ రిఫ్లెక్టివ్ టేపులతో పోలిస్తే రెట్టింపు ధరలకు టేపులను విక్రయిస్తూ, వాహనం చుట్టూ 22 నుంచి 26 మీటర్ల మేర టేపులు అతికించాలనే నిబంధనతో ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు, లారీలు, బస్సుల యజమానులపై వేలాది రూపాయల అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చడానికే ఈ విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే రెట్రో రిఫ్లెక్టివ్ టేప్, క్యూఆర్ కోడ్ నిబంధనలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణతో పాటు చింటూ, సురేష్, మోహన్, శీను, సోను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులకు దారుణంగా వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ సర్కారు

### -మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :**
మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ అన్నపూర్ణగా ఎదిగిన రాష్ట్రంలోఅన్నదాతలను అనాథగా మార్చే దుర్మా ర్గానికితెగబడిందని అన్నారు, కేంద్రం చెప్పిన కోటా వరకు మాత్రమే పంటలు కొంటాం తప్ప రాష్ట్రప్రభుత్వం వైపు నుంచిఅదనంగా ఒక్క గింజకొనే ప్రసక్తే లేదని చెప్పడం రైతులకు మరణ శాసనమే.వ్యవసాయాన్ని ఇప్పటికే సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకును ఛిద్రంచేశారు సీఎం రేవంత్.పదేళ్లపాటు ధీమాగా ధైర్యంగా బతికిన రైతును మళ్లీ సమైక్య రాష్ట్రం నాటి కష్టాల్లోకినెట్టారు.చరిత్రచూస్తే సమైక్య రాష్ట్రంలో అరవైఏళ్లపాటు తెలంగాణ రైతులు అరిగోస పడ్డారు.పక్కనే గోదారి, కృష్ణా పారుతున్నా,సాగునీటి వసతి లేదు. కరెంట్ కు దిక్కు లేదు.కాలిపోయేమోటర్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లతో తల్లడిల్లని రోజు లేదు.60 ఏళ్ల తెలంగాణలో వ్యవసాయం కన్నీటి సేద్యంగానే సాగింది.దేశంలోనే అత్యధిక రైతుల ఆత్మహత్యలతో తల్లడిల్లిన నేల తెలంగాణ కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమానికి పునాది కూడా రైతుల కష్టాలు, కన్నీళ్లే.అందుకే నీళ్ల నిధులు నియామకాలు అనే ఉద్యమ నినాదాన్నే కేసీఆర్ తెలంగాణ తొలి ప్రభుత్వ విధంగా మార్చారు.వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై70 లక్షల మంది రైతులు 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్మోగిస్తాం.

## ఆరోగ్యవంతమైన జీవన విధానానికి సాధనం యోగా

### ది ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య




**మంథని, జూన్ 20 (మీడియా టుడే)**
ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగ ఒక సాధనం వంటిదని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూ ఏసీ , ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని, ప్రతిరోజు యోగా సాధనం చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అధ్యాపకులతో కలిసి విద్యార్థులు యోగా ఆసనాల సాధనను చేశారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, కృష్ణ, అధ్యాపకులు శేఖర్, బోధనేతర సిబ్బంది సుధాకర్, రాజు, దుర్గరాజు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించిన కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 20 :**
పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రితో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో పేషంట్స్ కు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులు మరియు సిబ్బంది పనితీరును మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి పరిశీలించారు. పేషంట్స్ తో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## బీరంగూడలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులు



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 20 :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బోధిధర్మ యోగ అండ్ హెల్త్ ఆధ్వర్యంలో యోగ సంబరాలు

### -యోగ సంబరాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 20**
:యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ యోగ సంబరాలను స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యోగ కార్యక్రమంలో పాల్గొని వివిధ ఆసనాలను ఆయన వేసారు.తర్వాత మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షలలో మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థులందరికీ ప్రత్యేక మెమొంటోళ్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిపేటలో ముందస్తుగా ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20**
: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ముందస్తు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు తిరుమల మనోహర చారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం, మరియు ధ్యానం (మెడిటేషన్) చేశారు. యోగా మాస్టర్/శారీరక విద్యా దర్శకులు ఎనగందుల శంకర్, దరిపెల్లి శ్రీనివాస్ విద్యార్థులకు ఆసనాల ప్రాముఖ్యతను, అవి వేసే సరైన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ శ్రీకాంత్ వేణుగోపాలరావు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ అంజన్ రెడ్డి రమేష్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

## తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తుమ్మల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఓటర్ లిస్ట్ నవీకరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి తుమ్మలఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సర్ పట్ల బీ.ఎల్. ఏ లు అప్రమత్తంగా ఉండాలి,ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా ఉండాలి.సర్ అస్త్రంతో బెంగాల్ తమిళనాడు లో రాజకీయ తలరాత మార్చారు.మమత బెనర్జీ స్టాలిన్ ప్రభుత్వాలను సర్ దెబ్బకు గద్దె కూల్చారు.ఖమ్మం నియోజక వర్గంలో మ్యాపింగ్ అనుకున్న స్థాయిలో లేదు.ఓటర్ లిస్ట్ నవీకరణ లో కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలిఏ ఐ సీసీ.పీసీసీ ఆదేశాల ప్రకారం సర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ నాయకులు ఎంతో జాగ్రత్తగా ఉండాలికాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలంటే సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి అని తుమ్మల అన్నారు.

# ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్- భూసేకరణ, నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 20(మీడియా టుడే):** జిల్లాలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకుని సర్వే పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనులను పరిశీలించారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను సమీక్షిస్తూ భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల్లో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే కొనసాగుతోందని, మరో రెండు నెలల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనులు సాగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు.అనంతరం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్, సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై సమగ్రంగా చర్చించి, పనులకు ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. సర్వే, భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు, సర్వేయర్ నాగరాజు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన యోగా దినోత్సవం

**ఆవే మారియా స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం**

**- విద్యార్థులకు యోగాసనాలు నేర్పిన నిపుణులు నేహా విజయ్, పూర్ణిమ**

**- యోగా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుందన్న ప్రిన్సిపాల్ ఫాదర్ కె. జయ ప్రతాప్**






**ఉప్పల్, జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి):** రామాంతపూర్‌లోని ఆవే మారియా స్కూల్ (సీబీఎస్ఈ)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యోగా నిపుణులు నేహా విజయ్, పూర్ణిమ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు వివిధ యోగాసనాలను నేర్పించారు. 45 నిమిషాల పాటు కొనసాగిన యోగా కార్యక్రమంలో సన్నాహక వ్యాయామాలతో పాటు ఏకాగ్రత, శరీర సౌలభ్యాన్ని పెంచే పలు ఆసనాలను వివరించారు.ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం కాదని, శరీరం--మనస్సును సమతుల్యం చేసే జీవన విధానమని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కె. జయ ప్రతాప్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపురూపమైన కానుక అని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.విద్యార్థులు యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యోగా నిపుణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన అభినందించారు.

# రాష్ట్ర పౌర సరఫరాల అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు

## పాఠశాలలు, కళాశాలలు,రేషన్ దుకాణాలు తనిఖీలు





**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:** రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్, హైదరాబాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరవరాల సంస్థ కార్యాలయం లో పని చేస్తున్న ఈ. భాస్కర్ రావు, జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్), రహ్మాన్, టెక్నికల్ అసిస్టెంట్, సంతోష్, ఈటీఎఫ్ లతో కూడిన అధికారుల బృందం, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ అధికారి ఎ. రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాజీవ్ రెడ్డి, దేవరకద్ర ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ ఁ డిప్యూటీ తహసీల్దార్ ఇమ్తియాజుద్దీన్‌లతో కలిసి శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీసీ బాలికల కళాశాల వసతి గృహం, రేషన్ షాప్ నెం.13తో పాటు దేవరకద్ర మండలంలోని కేజీబీవీ పాఠశాల, అమ్మాపూర్, రేషన్ షాప్ నెం.9లను ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించేందుకు బియ్యం నమూనాలను సేకరించారు. తనిఖీ బృందం విద్యార్థులు మరియు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంది.విద్యార్థులు ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్ నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. స్టీమ్ రైస్ వండటానికి అనుకూలంగా ఉండటంతో పాటు రుచికరంగా ఉండి ఎలాంటి వృథా లేకుండా వినియోగిస్తున్నామని తెలిపారు. అందువల్ల ముడి బియ్యం (రా రైస్)కు బదులుగా ప్రస్తుతం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్‌ను కొనసాగించాలని వారు కోరారు.రాష్ట్రంలోని పాఠశాలలు, వసతి గృహాలకు నాణ్యమైన స్టీమ్ రైస్‌ను సరఫరా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు మరియు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు తనిఖీ బృందం పేర్కొంది.

# రైతుల పక్షాన నిరంతర పోరాటమే నా ధ్యేయం

## - మాజీ ఎంపీ నామ -17వ లోక్‌సభ ఫ్లోర్ లీడర్‌గా రైతుల సమస్యలపై గళమెత్తాను.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రైతుల సమస్యలను పార్లమెంట్ వేదికగా ఎన్నోసార్లు ప్రస్తావించి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతాంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, విస్తృత స్థాయిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ద్వారా వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలియజేశారు. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ కువెన్నెముక అని, రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పంట కొనుగోలు సమస్యలు, గిట్టుబాటు ధరలు, సాగునీటి ఇబ్బందులు, ఎరువులు, విత్తనాల కొరత, విద్యుత్ సమస్యలు వంటి అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకొచ్చామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుల ఖాతాల్లో నేరుగా పెట్టుబడి సాయం జమ చేసి, రైతు కుటుంబాలకు భరోసా కల్పించి, తెలంగాణను వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతుకు అండగా నిలవాలనే విధానాన్ని నాడు కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన కోటాకు పరిమితం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అవసరమైతే రైతు సంఘాలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి సిద్ధంగా ఉంటుందని, రైతు సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అన్నదాతకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేసారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం కౌంట్‌డౌన్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

## - 24 గంటల ప్రత్యేక కార్యక్రమంలో భారీగా పాల్గొన్న ప్రజలు



**ఉప్పల్, జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి):** సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026ను పురస్కరిం చుకుని నిర్వహించిన 24 గంటల ప్రత్యేక కౌంట్‌డౌన్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రత్యేక ఆహ్వానితులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఒక గొప్ప సాధనమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు యోగా ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. యువత ఒత్తిడితో కూడిన జీవనశైలి నుంచి ఉపశమనం పొందేందుకు, ఏకాగ్రతను పెంచుకునేందుకు యోగాను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, ప్రముఖ వైద్యులు, ఆరోగ్య నిపుణులు, భారత సైన్యం, నౌకాదళ సిబ్బంది, సినీ రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, విదేశీయులు, విద్యాసంస్థల విద్యార్థులు, యువతతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# వర్తక సంఘంలో మహిళలు కొరకు సేల్స్ ఎక్సిబిషన్ ప్రారంభం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** సత్య మార్గం యూత్ సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో 2 రోజులు మహిళల సాధికారత కొరకు వారిచే తయారుచేయబడిన ఆహారపదార్థములు, హెర్బల్ పౌడర్స్, మహిళల కొరకు తక్కువ ధరకు చీరలు, సౌందర్య సాధనములు, రెడీమేడ్ దుస్తులు తదితర 30 స్టాల్స్ ను ఈరోజు శ్రీ స్థంభాద్రి సేవా సమితి కన్వీనర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు ప్రారంభించిన తదుపరి మహిళలచే ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించి, నగర ప్రజలకు, మహిళలకు తక్కువ ధరలో అందుబాటులో ఉంచినందుకు వారందరికీ, ఎక్సిబిషన్ నిర్వాహకులు శ్రీ సర్వే నగేష్ -లక్ష్మీ గార్లకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేసిన యీ కార్యక్రమం లో ఎక్సిబిషన్ నిర్వాహకులతో పాటు సేవా సమితి సభ్యులు సుంకర యల్లారావు, పల్లా లింగయ్య, జంగిలి రమణ, దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, మోతుకూరి భద్రయ్య తదితరులతో పాటు ఛాంబర్ సభ్యులు పాల్గోన్నారు.

# ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి**




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 20** అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవాన్ని స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి విచ్చేయగా వారిని పాఠశాల యాజమాన్యం శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతిరోజు చేయడం వల్ల విద్యార్థుల యొక్క మానసిక ధైర్యం పెరుగుతుందని, ప్రతి పాఠశాలలో యోగాను తప్పనిసరిగా చేయించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ స్వరూప్ స్వామీజీ, హరి దేవచరణ్ స్వామీజీ, ప్రధానోపాధ్యాయులు కృష్ణ కిషోర్, సతీష్ కుమార్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ రమేష్ ను సత్కరించిన శెట్టి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఇటీవల కాలంలో ఎస్‌పి గా ప్రమోషన్ పొందిన రామోజీ రమేష్ ను ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేసిన మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు.రక్షణ రంగంలో తనకంటూ ఒక ఆమోదయోగ్యమైన ముద్ర వేయించుకున్న రామోజీ రమేష్ నేడు ఎస్ ఐ నుండి ఎస్ పి వరకు ఎదగడం హర్షణీయమని.తమకు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అత్యంత ఆప్తుడని,విధి నిర్వహణలో జిల్లా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమైన వ్యక్తి అని కొనియాడారు.

# దాట్ల హై స్కూల్ లో ఘనంగా యోగ దినోత్సవం

**ప్రతి రోజు యోగ చేయడం ఆరోగ్యానికి క్షేమకరం**

**హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పి డి సాయి కుమార్ పిల్లలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ కృష్ణయ్య మాట్లాడుతూ యోగ దినోత్సవం రోజే కాకుండా ప్రతి రోజు ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల మానసిక, శారీరక రుగ్మతలు తొలిగి ఆరోగ్యంగా జీవిస్తారని, తద్వారా ఆరోగ్య కరమైన సమాజం తయారవుతుందని , పిల్లలుగా మీరు రోజు విధిగా యోగ చేయడం వల్ల మీరు ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి కూడా అభివృద్ధి చెంది చదువులో బాగా రాణిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, యాకస్వామి , రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ( ఐఆర్‌సి ) భవిత సెంటర్ ను జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ రేణుక సందర్శన



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 20:** గరిడేపల్లి మండలం లోని ప్రత్యేక అవసరాల పిల్లల భవిత సెంటర్ ను జిల్లా సాహిత విద్య కోఆర్డినేటర్ భవిత సెంటర్లోని దివ్యాంగులైన పిల్లలకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉపకరణాలు , అలవెన్స్ ఇస్తున్నామన్నారు, వారి వెంట మండల విద్యాధికారి శ్రీ.పానుగో తు చత్రు నాయక్ , మరియు భూస వెంకటేశ్వర్లు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండలం భవిత సెంటర్ ఐఆర్పి కోఆర్డినేటర్ అవంతిక , దివ్యాంగులైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



**నిర్మల్ జిల్లా :జూన్ 20, 2026 మీడియా టుడే**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విజయ డైరీ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందుతున్న సేవలు, పాల సేకరణ సామర్థ్యం పెంపు, మార్కెటింగ్ లో చేపట్టాల్సిన మార్పులపై చర్చించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాడి పరిశ్రమను లాభాల బాటలో నడిపించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు.పాల సేకరణ కేంద్రాల విస్తరణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విజయ డైరీ ఉత్పత్తులు ఎల్లప్పుడూ నాణ్యతను పాటిస్తూ, మార్కెట్లో వాటి లభ్యతను విస్తృతం చేయడం ద్వారా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విజయ డైరీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా లాభం పొందడమే కాకుండా, ప్రజలకు మెరుగైన పాలు, పాల ఉత్పత్తులు అందుతాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ కు విజయ డైరీ ఉత్పత్తులు సంస్థ అధికారులు అందించారు. ఈ సమావేశంలో విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, పశుసంవర్ధక అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎల్డీఎం రాంగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీ దరఖాస్తులపై ఉప్పల్ జోన్‌లో క్షేత్రస్థాయి తనిఖీలు

- నిబంధనలకు అనుగుణంగా భవన నిర్మాణాల పరిశీలన
- అర్హత ఉన్న దరఖాస్తులకే ఆక్యుపెన్సీ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని ఆదేశాలు
- పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని అధికారులకు సూచన



**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ జోన్ పరిధిలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) దరఖాస్తులపై జోనల్ కమిషనర్ రాధికా గుప్తా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో పర్యటించిన ఆమె భవన నిర్మాణాలు అనుమతులకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు.ఈ తనిఖీల్లో సిటీ ప్లానర్ కృష్ణ మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఓసీ మంజూరు ప్రక్రియలో నిబంధనల అమలు, నిర్మాణ అనుమతుల ప్రకారం భవనాలు నిర్మించారా అనే విషయాలను అధికారులు పరిశీలించారు.నిబంధనలు పాటించిన అర్హమైన దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో ఏవైనా ఉల్లంఘనలు, వ్యత్యాసాలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు పారదర్శకంగా, త్వరితగతిన సేవలు అందించేలా టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.

## రామంతాపూర్‌లో టాప్ గేర్ కార్ డెకార్స్ ప్రారంభం

- షోరూమ్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్
- యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని పిలుపు
-వ్యాపార అభివృద్ధికి సహకారం అందిస్తామని వెల్లడి



**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):**

రామంతాపూర్‌లో టాప్ గేర్ కార్ డెకార్స్ షోరూమ్‌ను కాంగ్రెస్ పార్టీ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. వ్యాపార రంగంలో కొత్త అవకాశాలు సృష్టిస్తూ స్థానిక యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ప్రతి వ్యాపారం అభివృద్ధి చెందాలంటే నాణ్యమైన సేవలు, వినియోగదారుల నమ్మకం ముఖ్యమని పేర్కొన్నారు. టాప్ గేర్ కార్ డెకార్స్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలి



**నిర్మల్ జిల్లా.మీడియా టుడే జూన్ 20 2026**

జిల్లాలోని పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.శనివారం ఆయన నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ఓపీ సేవల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున నమోదవుతున్న ఓపీ వివరాలతో పాటు, ఏ విభాగాలకు చెందిన చికిత్సల కోసం ఎక్కువ మంది రోగులు వస్తున్నారో ఆరా తీశారు.అనంతరం ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి, రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, అవసరమైన వారికి తక్షణమే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగుల సౌకర్యార్థం వివిధ విభాగాలను సూచించే సైన్ బోర్డులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించిన ఆయన, ఇంకా పూర్తి కావాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహాపడిపూజ తరలివచ్చిన భక్తులు

**మెదక్ జిల్లా మీడియా జూన్ 20**

భక్తుల జయజయధ్వానాలు... వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ అయ్యప్ప స్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది ఆలయరజతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం స్థానిక ఆలయంలో మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్యస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవవిగ్రహానికి అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా పూలతో స్వామిని అలంకరించారు .అనంతరం రంగంపేట మదనానంద పీఠాధీశ్వరులు మాదవానంద సరస్వతీ స్వామి, గురుస్వామి హరిదాస్ పడి వెలిగించారు. మహాపడి పూజకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, తిలకించి తన్మయత్వం పొందారు. అనంతరం మాధవానంద సరస్వతీ స్వామి అనుగ్రహణ భాషణం చేశారు. పరమాత్ముడు ఇచ్చిన జీవితంలో పుణ్యం ఆచించుకోవాలని సూచించారు. దేవుడికి పూజ చేయాలన్నా... ఏదీ చేయాలన్నా శరీరం కోసమని, అది ఇచ్చిన తల్లిదండ్రుల కంటే మించిన దేవుడు ప్రపంచంలో ఎవరు లేరన్నారు. దేవుడిపై పూలు, పాలు పోసి, పండ్లు వేసి తల్లిదండ్రులను పరాయి ఇండ్ల పాలు చేయరాదని, వారు భిక్షాటన చేసేలా చేయవద్దని సూచించారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి, పడిపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే ఆలయానికి 50 తులాల వెండిని బహుకరించారు. మహపడి పూజతో రజతోత్సవ వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ సేవకులు వైద్యరాజు, పూజారి అశోక్, కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, ఉదయ్ కుమార్ , మున్సిపల్ మార్కెట్ మాజీ చైర్మన్లు జగపతి, కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు వీర్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి కొండ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, రమేశ్, ఉప్పల శ్రీనివాస్, పార్థీవనాథ్, లక్ష్మీపతి పాల్గొన్నారు.




# ఖమ్మంలో అరుదైన ఆపరేషన్

**బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ జరిగిన 72 గంటల్లోనే నడిచిన చిన్నారి**

**కూరపాటి హాస్పిటల్ చైర్మన్ కి అభినందనలు**







**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

25 ఏళ్ల వైద్య ప్రస్థానం, ఎంత మొండి వ్యాధినైనా లొంగదీసుకుని పేషెంట్ ప్రాణాలను కాపాడగలిగే ధైర్యం, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు.ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన జి.ఆషీర్ అనే బాలుడు తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 12న కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యాడు. బాలుడికి వరుసగా ఫిట్స్ వస్తుండటంతో వైద్యులు వెంటనే అప్రమత్తమై సిటీ స్కాన్ నిర్వహించారు. ప్రాథమికంగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు, మరింత లోతుగా పరిశీలించేందుకు ఎంఆర్ఐ స్కాన్ చేయించారు. ఇందులో బాలుడి మెదడు లోపలి భాగంలో ట్యూమర్ (డెంట్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయితే ఈ ఆపరేషన్ చేయడానికి హైదరాబాద్‌లో రూ. 7 లక్షల వరకు ఖర్చవుతుందని తెలియడంతో, అంత స్తోమత లేని బాలుడి తల్లిదండ్రులు చేతులెత్తేశారు. చివరకు దిక్కుతోచని స్థితిలో కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఆశ్రయించి తమ ఆవేదనను వెలిబుచ్చారు . బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ ప్రదీప్ కుమార్ లాభాపేక్ష పక్కన పెట్టి, అత్యంత తక్కువ ఖర్చుతో ఇక్కడే సర్జరీ చేపించాలని నిర్ణయించారు.రంగంలోకి నిపుణుల బృందం2026 జూన్ 14న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నిపుణులైన వైద్య బృందం రంగంలోకి దిగింది. ప్రముఖ పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ తరంగ్ వోరా, అనస్తీసియా నిపుణులు డాక్టర్ రవి కుసుమరాజు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ బ్రహ్మ కుమార్, ఓటి టెక్నీషియన్స్ రవి, అభిరామ్‌లు కలిసి అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ట్యూమర్‌ను తొలగించారు. అద్భుతమైన ఈ సర్జరీ ముగిసిన కేవలం 72 గంటల్లోనే బాలుడు పూర్తి గా కోలుకుని నడవడం విశేషం. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన సర్జరీని సక్సెస్ చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# చివరి గింజ కొనుగోలు హామీ ఏమైంది

**రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్: భూపాల్ రెడ్డి**

**నారాయణఖేడ్, జూన్ 20:**

రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులను మోసం చేస్తోందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వరి, జొన్నల కొనుగోళ్లలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భూపాల్ రెడ్డి విమర్శించారు. వరికి క్వింటాల్‌కు 10 కిలోలు, జొన్నలకు క్వింటాల్‌కు 4 కిలోల చొప్పున తరుగు విధించడం వల్ల రైతులు నష్టపోతుండగా, దళారులు లాభపడుతున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు అవినీతికి దారితీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతు బీమా ప్రీమియం చెల్లింపుల్లో జాప్యం కారణంగా నియోజకవర్గంలోని పలువురు రైతులు లబ్ధి పొందలేకపోవడం బాధాకరమన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో డీఏపీ, యూరియా ఎరువులను కొందరు డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తు న్నారని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శించారు. రైతులపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేకపోతే రైతుల పక్షాన భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని భూపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్వర్, పార్టీ నాయకులు నజీబ్, మల్‌గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ అధ్యక్షుడు నగేష్, మనూర్ మండల అధ్యక్షుడు విట్టల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# దత్తాయపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గో టు విలేజ్ కార్యక్రమం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 20:**

మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను ఉపయోగించుకునేలా చైతన్యం చేయడం కోసం గో టు విలేజ్ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం20-06-2026 నాడు ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండల పరిధిలోని దత్తాయిపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో గో టు విలేజ్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగినది, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ గద్దెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టి, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీనిలను ఏర్పాటు చేసుకోవాలని గో టు విలేజ్ కార్యాచరణలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ గ్రామ సర్పంచ్ ఎంఆర్పిఎస్ మండల శాఖ అధ్యక్షులు కర్ణాకర్ మాదిగ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు బిర్రు కరుణాకర్ మాదిగ, నల్ల రాజు మాదిగ కోట గణేష్ మాదిగ, టోట్ల హారీష్ మాదిగ, నల్ల నర్సింహ్మా మాదిగ, సాయిమాదిగ,సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొని దళిత రత్న అవార్డు తీసుకున్న బిర్రు మహేందర్ మాదిగని మరియు నూతనంగా గెలిచిన సర్పంచ్ జెర్రిపోతుల కర్ణాకర్ మాదిగను కార్యక్రమం అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది.



మీడియా టుడే

ఆదివారం, జూన్ 21, 2026

# రైతు వేదికలతో సాగు విప్లవం

**రైతు నేస్తంతో రైతన్నకు వ్యవసాయ శాఖ అధికారుల ఙ శాస్త్రవేత్తల అండ**




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి జూన్ 20**

95 వారాల్లో 22.63 లక్షల మంది రైతులకు వ్యవసాయ విజ్ఞానంరైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని గ్రామ స్థాయిలో అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికలు మరియు రైతు నేస్తం కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సాగు పద్ధతులు, కొత్త సాంకేతికతలు, ప్రభుత్వ పథకాల వివరాలు రైతులకు చేరుతున్నాయి.గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రత్యేక పర్యవేక్షణలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడుతోంది. రైతులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారులకు కూడా మార్గనిర్దేశం చేస్తున్నారు.వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ ప్రతి రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొంటూ రైతులకు ఉపయోగపడే సూచనలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 95 వారాలుగా రైతు నేస్తం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 22,63,918 మంది రైతులు పాల్గొని వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి నేరుగా సూచనలు పొందారు.ఇప్పటివరకు రైతు నేస్తం ద్వారా 200కు పైగా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి, పత్తి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, ఉద్యాన పంటలు, సహజ వ్యవసాయం, భూసార పరిరక్షణ, డ్రోన్ వినియోగం, డిజిటల్ వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, ప్రభుత్వ పథకాలపై రైతులకు సమాచారం అందించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వర్షాల హెచ్చుతగ్గుల నేపథ్యంలో నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటలు, భూసార పరిరక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,601 రైతు వేదికలలో ఇప్పటికే 1,600 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయం కల్పించారు. దీంతో రైతులు తమ గ్రామాల నుంచే శాస్త్రవేత్తలతో మాట్లాడి పంటల సమస్యలకు పరిష్కారాలు తెలుసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలను గ్రామీణ వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రైతులకు చేరవేస్తోంది. ఈ క్రమంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు కూడా పలు సందర్భాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని రైతు వేదికలతో ప్రత్యక్షంగా మాట్లాడి, రైతులను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, పంటల ప్రణాళిక, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై రైతులకు సూచనలు అందించారు.ౖతు నేస్తం కార్యక్రమం ప్రత్యేకతలు మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందిన రైతుల విజయగాథలను ఇతర రైతులతో పంచుకుంటున్నారు. రైతులు తమ పంటల సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలను అడిగి పరిష్కారాలు తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన కొత్త సాంకేతికతలను రైతులకు చేరవేస్తున్నారు. ప్రతి మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సమన్వయంతో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలను గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ప్రారంభించి, రైతు నేస్తం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నేరుగా చేరవేస్తున్నారు.రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు, అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ శాఖ కోరుతోంది.

## ప్రైవేట్ విద్య సంస్థలో ఫీజుల దోపిడీని అరికట్టాలి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 20 :**


ఆర్మూర్ పట్టణం ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం బి ఆర్ ఎస్ వి, వినతిపత్రం అందజేత మీర శ్రవణ్ అగ్గు క్రాంతి మాట్లాడుతూ శనివారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయి విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తరగతి గదులు తదితర మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరియు అధికారులు నిర్లక్ష్యం చేస్తే బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కపెల్లి గణేష్, సైఫ్, తౌపరం సందీప్, గంజి అభినయ్, ఆఫన్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ గోశాల అక్రమాలపై విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు

**- 11 ఎద్దులను అనుమతి లేకుండా తరలించారని ఆరోపణ**

**- ఆర్థిక లావాదేవీలు, సీసీ కెమెరాల డీవీఆర్‌పై అనుమానాలు**

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సమితి ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి**






**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):**

రామంతాపూర్ చిన్న చెరువు పరిధిలోని పాండురంగ సేవా సమితి గోశాలలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సమితి ప్రధాన కార్యదర్శి తాళ్ల బాలకృష్ణ గౌడ్ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 2011లో ఏర్పాటు చేసిన గోశాలలో ఆవులు, ఎద్దులు కలిపి మొత్తం 48 ఉండేవని తెలిపారు. వీటిలో 11 ఎద్దులను ఎలాంటి అనుమతి లేకుండా కొందరు వ్యక్తులు తరలించుకెళ్లారని ఆరోపించారు.అదేవిధంగా గోశాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, సీసీ కెమెరాల డీవీఆర్ విషయంలో కూడా అవకతవకలు జరిగాయని, కొందరి ప్రోత్సాహంతో ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.గోశాలలోని గోవులను రక్షించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాలకృష్ణ గౌడ్ పోలీసులను కోరారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టాల్సి ఉంది.

# Re-NEET (UG)-2026 పరీక్ష ప్రశాంత నిర్వహణకు అందరూ సహకరించాలి

**ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 20 పరీక్ష కేంద్రం పరిసరాల్లో సెక్షన్--163 దీఓూూ అమలురావ్ల ప్రభుత్వ ఆదేశాల మేరకు =వ-చీజులు (ఖ+)-2026 పరీక్షను ఈ నెల 21వ తేదీ (ఆదివారం) మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించ నున్నట్లు, పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీఓూూ) సెక్షన్--163 అమలులో ఉంటుందని తెలిపారు. ఈ మేరకు పరీక్షా కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడడం నిషేధం అని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షా కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు కూడా మూసివేయబడతాయని చెప్పారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి లేదా ముందుగానే చేరుకుని, హాల్ టికెట్, చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్ష నిర్వహణ సిబ్బంది, పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. సెక్షన్--163 నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజును నియంత్రించాలి

**బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం వినతిపత్రం**

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 20:**

గరిడేపల్లి మండల ఎడ్యుకేషన్ అధికారి చైతన్య నాయక్ కు వినతి మండల కేంద్రం లో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు. దీఞూ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్వి మాజీ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గరిడేపల్లి మండల కేంద్రం లోని ప్రైవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, వాటిని వెంటనే నియంత్రించాలి. పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది, కానీ ప్రైవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత మీపైన ఉంటుంది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, తగిన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, డిజిటల్



సదుపాయాలు మరియు అవసరమైన ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రతి చిన్నారికి అందుబాటులో, నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి."మీరు తగిన చర్యలు తీసుకోక పోతే మా పోరాటం ఉధృతం చేస్తాం. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటినికూడా వెంటనే పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలి. లేని పక్షంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో రామ్ సైదులు తకెళ్ల నాగార్జున పెండెం విరస్వామి యడవల్లి సున్ని రెడ్డి మన్నెం దినేష్ రెడ్డి పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కళ్లలో వెలుగు ప్రజల గుండెల్లో భూక్య జంపన్న..

**రెండున్నరేళ్లలో 4,032 ఉచిత కంటి ఆపరేషన్లు - 17,352 మందికి ఆరోగ్య పరీక్షలు**



**ములుగు జిల్లా బ్యూరో జూన్ 20,మీడియా టుడే.**

ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ములుగు జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతు న్నాయి. గత రెండున్నరేళ్ల కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో 29 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ఇప్పటివరకు 4,032 మంది పేద ప్రజలకు విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించగా, 17,352 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు చికిత్స అనంతరం ప్రత్యేక బస్సుల్లో తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న స్వయంగా ప్రజలతో కలిసి ప్రయాణిస్తూ, ఆపరేషన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి వారికి ధైర్యం చెప్పారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో భూక్య జంపన్న ఈ సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నారు. రోగులను ఆసుపత్రులకు తరలించడం, చికిత్స పూర్తయ్యాక సురక్షితంగా తిరిగి గ్రామాలకు చేర్చడం వరకు ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని లబ్ధిదారులు తెలిపారు.అలాగే నిర్వహించిన ఆరోగ్య శిబిరాల ద్వారా వేలాది మందికి బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు భూక్య జంపన్న వెల్లడించారు. ఈ సేవల వల్ల వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, భూక్య జంపన్న తమ ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలుస్తూ ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవ చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా వృద్ధులు ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వదించారు.ములుగు జిల్లా వ్యాప్తంగా భూక్య జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. వేలాది మందికి చూపు ప్రసాదిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆయన సేవా యజ్ఞం జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు."ప్రజల కళ్లలో వెలుగు నింపుతున్న సేవాదాతగా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడిగా భూక్య జంపన్న పేరు చిరస్థాయిగా నిలుస్తోంది" అని పలువురు కొనియాడారు.

# తెలంగాణ రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దారుణమైన వెన్నుపోటు పొడిచింది

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్20:**

కొడకండ్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోశనివారం రోజు పేరం రాము అధ్యక్షతన సమావేశంలోదేశానికే అన్నం పెట్టే తెలంగాణ రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల నోటికాడి బువ్వ లాక్కునే కుట్ర చేస్తోంది. కేంద్రం చెప్పిన కోటా మేరకే పంటలు కొంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా ఒక్క గింజ కూడా కొనబోమని చెప్పడం 70 లక్షల మంది రైతులపై యుద్ధం ప్రకటించినట్టే.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా బతికాడు. కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంట్, కాళేశ్వరం జలాలు, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుకు అండగా నిలిచి తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా తీర్చిదిద్దారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతు గుండెల్లో భరోసా నింపారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఎన్నికల ముందు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పింది. కొనుగోలు కేంద్రాల్లో రైతులు కన్నీరు పెడుతున్నా, పంట కుప్పల వద్ద రైతులు ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టూ లేదు.రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. రైతు వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలి. లేకపోతే



తెలంగాణ రైతాంగంతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడుతుంది."రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది.. .రైతు ఏడిస్తే రాష్ట్రం నాశనం అవుతుంది...తెలంగాణ రైతు గౌరవం కోసం, రైతు హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది."అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, గ్రామ ఇంచార్జీలు బాకీ ప్రేమ్ కుమార్, చెంచు రాజిరెడ్డి, కోటగిరి కుమార్, ఉపసర్పంచ్ ఎండీ షన్న , భూక్యా మాంగ్యా, హరీష్, వార్డు సభ్యులు శివరాత్రి వెంకన్న, అరవింద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ట్రాఫిక్ వింగ్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**క్రమశిక్షణ, నీట్ టర్నౌట్, సమర్థవంతమైన విధుల నిర్వహణపై సిబ్బందికి దిశానిర్దేశం.**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 20)**

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్. గద్వాల టౌన్ ట్రాఫిక్ వింగ్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ వింగ్ పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి బాధ్యతలు, రోజువారీ విధుల గురించి ఆరా తీశారు.ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బాలచంద్రుడిని రోజువారీ డ్యూటీల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అడిగి తెలుసుకున్న ఎస్పీ గారు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ట్రాఫిక్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసుల ఆటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్, యూనిఫాం ధరించే తీరు (నీట్ టర్నౌట్), క్రమశిక్షణ నేరుగా పోలీస్ శాఖ ప్రతిష్ఠను ప్రతిబింబిస్తాయని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ వింగ్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన ట్రాఫిక్ పాయింట్లలోనే అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ, రోడ్డు వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, ట్రాఫిక్ వింగ్ ఆర్.ఎస్.ఐ. బాలచంద్రుడు ట్రాఫిక్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు ఖాతా దారులకు కనీస సౌకర్యాలు కరువు

## బీ జె పీ బూత్ అధ్యక్షుడు దొంత కరుణాకర్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20**





చిగురుమామిడి మండల కేంద్రం లో ఉన్న యూనియన్ బ్యాంక్ నిత్యం ఖాతాదారులతో అనునిత్యం కల కలలాడుతూ ఉంటుంది మండలంలో ఉన్న దాదాపు పదహారు గ్రామాల నుండి అధికసంఖ్యలో ప్రజలు తమ తమ అవసరాల కోసం , పొదుపు కోసం వివిధ రకాల పించన్ లా కోసం,విద్యార్థులు స్కాలర్ షిప్ ల కోసం ,రైతులు లోన్ల కోసం ఈ బ్యాంకు నే సంప్రదిస్తూ తమ ఖాతాలను ఇదే బ్యాంకులో ఓపెన్ చేయడం జరిగింది కానీ బ్యాంక్ అధికారులు మాత్రం ఖాతా దారులకు కనీస సేవలు అందించడం లో పూర్తిగా విఫలం అయినారని . బీజేపీ మండల బూత్ అధ్యక్షుడు దొంతా కరుణాకర్ ఆరోపించారు, మండుటెండలో విద్యార్థులు , రైతులు ,మహిళలు , వృద్ధులు ఎంతో మంది దూర గ్రామ లా నుండి వస్తె కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక మండుటెండలో లేదా చట్ల కింద కుర్చుంటున్న వైనం స్పష్టంగా కనబడుతుంది ,బ్యాంకు లోపల తాగు నీరు కూడా సరిగ్గా అందుబాటులో లేదు ఇక మహిళల భద్రత దృష్ట్యా కనీసం మరుగుదొడ్లు , బాతురూంలు కూడా లేవనీ ఆయన విమర్శించారు, ఖాతాదారుల పట్ల బ్యాంకు అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని వదిలి కనీస అవసరాలు ఏర్పాటు చేయాలని ,ఎండకి వానకి బయట నిల్చొని ఎదురుచూసే పరిస్థితి మార్చాలని కనీస మానవత దృష్టి తో ఆలోచించి ఖాతా దారులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య.

## -జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి



**మహబూబ్‌నగర్, జూన్20(మీడియా టుడే):-**

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి అన్నారు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లూర్ లో ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంపదలు ఎన్ని ఉన్నా ఏదో ఒక రోజు తరగక మానదని విద్యా అనే సంపద మాత్రం ఎప్పటికీ తరగని ఆస్తి అని విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యం సాధించేవరకు పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. ప్రతి విద్యార్థికి తనపై తనకు నమ్మకం ఉండాలని ఏదైనా సాధించే ధైర్యం ఉండాలని అన్నారు తల్లిదండ్రులు ఇప్పటికప్పుడు పాఠశాల ఉపాధ్యాయులను సంప్రదించి తమ విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవాలని ఉపాధ్యాయులు అందించే సలహాలను సూచనలను పాటించి విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ రాగోలి మాట్లాడుతూ ప్రతినెల నిర్వహించే విద్యార్థుల తల్లి తండ్రుల సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని అప్పుడే తమ విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోగలు గుతారని అన్నారు. ఎంఈఓ మంజుల దేవి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని వినియోగిం చుకుని విద్యలో రాణించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇప్పటినుండే చదువుపై శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ 500 కు పైగా మార్కులు పొందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అందుకు కావలసిన ప్రోత్సాహాన్ని ఉపాధ్యాయుల ద్వారా పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీ ఎం ఓ సుధాకర్ రెడ్డి. గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు జలంధర్ నాయక్,ఇంతియాజ్, ఆంజనేయులు, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో 7046 కేసుల పరిష్కారం

## రాజీ మార్గంలో కేసుల పరిష్కారం ఉత్తమం




**గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి. జి నాగరాజు (జూన్ 20)**

ఏళ్లుగా పరిష్కారం కానీ వివిధ రకాల కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ పేర్కొన్నారు. గద్వాల కోర్టు ఆవరణలో శనివారం హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు. కక్షిదారులు సమయం, ధనం, శ్రమను ఆదా చేసుకోవడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలకు ముగింపు పలికి ప్రశాంతమైన జీవితం గడపడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పాత కేసులు పరిష్కారం కావడం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల కు విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల విచారణ కొనసాగుతున్న కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా మోటార్ ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాల వసూళ్ల కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, తదితర సంబంధించిజిల్లా వ్యాప్తంగా మొత్తం 7046 కేసులను పరిష్కరించినట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రజలు రాజీ కాగల కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్గా, అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు, న్యాయవాదుల బృందం, సీఐలు, ఎస్సైలు, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రోడ్‌కు ట్రంప్ పేరును తొలగించాలి

## మెదక్ లో నల్ల జెండాలతో సి. ఐ.టి.యూ నిరసన




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి**

హైదరాబాద్ ఫైనాన్స్ జిల్లా పరిధిలోని నానక్ రామ్ గూడా అమెరికా కన్సల్టెన్సీ ఏరియాలోని రోడ్ కు ట్రంప్ పేరును వెంటనే తొలగించాలని సి. ఐ.టి.యూ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బి.జె.పి. ప్రభుత్వం మాదిరిగానే అమెరికాకు లొంగుబాటు వైఖరి నీ నిరసిస్తూ రాష్ట్ర వ్యాపిత పిలుపులో బాగంగా శనివారం నాడు సి. ఐ.టి.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెదక్ లో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.అంతరం ఏ.మల్లేశం మాట్లాడుతూ సామ్రాజ్యవాద కాంక్ష కలిగిన అమెరికా ఒక వైపు భారత దేశం పై అనేక ఆంక్షలు పెడుతుందని విమర్శించారు.అమెరికా చదువుల కోసం అమెరికా వెళ్లిన విద్యార్థుల పై క్రూరంగా వ్యవహరిస్తూ బేడీలు వేసి విమానం ఎక్కించి దేశానికి తిరిగి పంపి భారత దేశాన్ని తీవ్రంగా అవమానించిందని ఏ.మల్లేశం దుయ్యబట్టారు.ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి యుద్ధం చేస్తున్న కారణంగా దేశం లో క్రూడ్ ఆయిల్,వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్,యూరియా ముడి సరుకుల ధరలు పెరిగి భారత ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్న విషయం గుర్తు చేశారు.మరో వైపు రష్యా వద్ద ఇంధనం కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వానికి అనుమతి ఇస్తామని కపట ప్రేమ ప్రకటించారు.రష్యా తో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండే భారత్ కు సత్సంబంధాలు ఉండగా భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా వ్యవహరించే అమెరికా చర్యలను సి. ఐ.టి.యూ తీవ్రంగా ఖండిస్తున్నారు.భారత దేశాన్ని ఇన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తున్న అమెరికా దుచర్యలను నరేంద్ర మోడీ సర్కారు ఖండిచక పోను లొంగుబాటు వైఖరి తీసుకుంటుందని విమర్శించారు.అనేక విషయాల్లో యూనియన్ ప్రభుత్వం బాటలోనే నడుస్తున్న తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ హైదరాబాద్ లో ఒక రోడ్ కు ట్రంప్ పేరు పెట్టడాన్ని చూస్తే వీరి నిజస్వరూపం బయట పడిందన్నారు.ప్రజలను దోచుకోవడంలో, దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం లో రెండు ప్రభుత్వాలది ఒకే దారి అనే విషయం తేటతెల్లమైందన్నారు. ఇప్పటికైనా ఫైనాన్సియల్ జిల్లా పరిధిలో గల నానక్ రాంగూడ రోడ్ కు ట్రంప్ పేరు ను తొలగించి తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సి. ఐ.టి.యూ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి జె.సంతోష్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ)--2026 పరీక్ష అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 20**



జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి: ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే పాటించాల్సిన సూచనలు: (ఐశీ'ం) అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలిలి ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి నిషేధిత వస్తువులు: (ఐశీత్'ం) స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దుఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదుఅభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు.పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించ బడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం (Candidature) రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు.అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పీకేఓసీ డిప్‌సైడ్ ప్రైవేటీకరణతో వేలాది కుటుంబాలకు ముప్పు

**- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్.**

**'సేవ్ మణుగూరు' నినాదంతో జూన్ 21, 22 తేదీల్లో నిరాహార దీక్షలు.**




**మణుగూరు,జూన్ 20( మీడియా టుడే):**

మణుగూరు ఏరియాలోని పీకేఓసీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం కొనసాగుతున్న మణుగూరు ఓసీపీ మూసివేతకు ముందే ఎక్స్‌టెన్షన్ అనుమతులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కేచ్‌పీ డీజీఎం రుక్మాన్సింగ్ గౌడే, పీకేఓసీ ప్రాజెక్టు అధికారి సౌరభ్ సుమన్‌లకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎండీఆర్ చట్టం దేశంలోని బొగ్గు బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు వేలం వేయడానికి మార్గం సుగమం చేసిందని విమర్శించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలపడం వల్లే ఈ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందిందని, దాని ఫలితంగానే సత్తుపల్లి ఓసీ, కోయగూడెం ఓసీ-3 బొగ్గు బ్లాకులు ప్రైవేట్ సంస్థలకు వెళ్లాయని అన్నారు. ప్రస్తుతం మణుగూరు పీకేఓసీ డిప్‌సైడ్ బ్లాక్ కూడా వేలానికి రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.1974లో సింగరేణి కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి మణుగూరు ప్రాంతం అభివృద్ధి చెందిందని, హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం పేపర్ బోర్డు, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వంటి పరిశ్రమలు సింగరేణి బొగ్గుపైనే ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. పీకేఓసీ డిప్‌సైడ్ బ్లాక్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే 2,400 మంది సింగరేణి కార్మికులు, 3 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.మణుగూరు 1/70 యాక్ట్ పరిధిలో ఉన్నందున ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే బొగ్గు తవ్వకాలు జరగాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోందన్నారు. పీకేఓసీ డిప్‌సైడ్ బ్లాక్, మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్ లేకపోతే మణుగూరు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసే పరిస్థితులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.మణుగూరు అభివృద్ధి పూర్తిగా సింగరేణిపై ఆధారపడి ఉందని, కాంట్రాక్ట్ కార్మికులు, ఓబీ కార్మికులు, లారీ యజమానులు, డ్రైవర్లు, వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు కూడా సింగరేణితో ముడిపడి ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 'సేవ్ మణుగూరు' నినాదంతో జూన్ 21, 22 తేదీల్లో నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ పోరాట కార్యక్రమాలకు సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, యువత మద్దతు తెలుపుతూ విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చింది.

# నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యువ సమ్మేళనం




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 20**

మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ అధ్యక్షతన, కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వ ంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న చీూవీూ +జుచ్ఞీ జూచీజూూఎ"యువ సమ్మేళనం" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ రెడ్డి హాజరయ్యారు. గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ముఖ్యంగా యువత సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (ూవీఖవ్), స్కిల్ ఇండియా మిషన్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (ఐఐఖ-+ళ్), మై భారత్, పీఎం ఇంటర్న్‌షిప్ పథకం, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (చీూూూ), పీఎం-సేతు, పీఎం-దక్ష్, నేషనల్ కెరీర్ సర్వీస్ (చీజూ) వంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.అలాగే స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలో ఆవిష్కరణలకు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలను దేశాభివృద్ధి దిశగా వినియోగించుకోవడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , మీచీ రెడ్డి ,కో కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,బీజేవైఎం నాయకులు అరవింద్ గౌడ్, అసంబ్లీ కన్వీనర్ల్ కంచం సాయి, పోతారాజు అనిల్ గారు,జిల్లా యువమోర్చ పదాధికారులు మండల అధ్యక్షులు కార్యక్రమ మండల ఇన్చార్జిలు యువ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమనికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది

# ప్రజల భాగస్వామ్యం తోనే చెత్త నిర్వహణ సాధ్యం

**మెదక్ జిల్లా, నర్సాపూర్ మీడియా టుడే జూన్20**

జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు పురపాలక సంఘం నందు తడి, పొడి, హానికర మరియు ప్రమాదకర చెత్త వేరు చేయు విధానంపై, ఘన పదార్థ వ్యర్థాల నిర్వహణ చట్టం 2026 ప్రకారం కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో 13 వ వార్డు యందు ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. అనంతరము ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా, మెదక్ రోడ్డు రెడ్పోర్ట్ నుండి గురుకుల పాఠశాల వరకు రోడ్డు ప్రక్కన గల ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాలను తొలగించడం అయినది. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.



# చిన్నారులకు అక్షరాభ్యాసము ఏకరూప దుస్తుల పంపిణీ

**చిలుకూరు:-జూన్ 20(మీడియా టుడే**




చిలుకూరు మండల కేంద్రంలోని అంగన్వాడి-4 కేంద్రం నందు చిన్నారులకు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, వార్డ్ సభ్యులు బెల్లంకొండ సైదులు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరము బాలలకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు బాల బాలికలను అంగన్వాడీల నందు చేర్పించాలని ప్రభుత్వము వారి శారీరక అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన ఆహారాన్ని అందిస్తుందని, అంగన్వాడీ కేంద్రాలలో బాలల మానసిక అభివృద్ధికి ఎన్నో ఉపయోగకరమైన ఉపకరణములు ఉన్నాయని చిన్నారులు మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో విద్యని అభ్యసించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సునీత,టీచర్ సిరికొండ కవిత, ఆయా పుల్లమ్మ, తల్లులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల లలో ఫీజులను నియంత్రించాలి

**గద్వాల మండల ఎంఈఓ కి వినతి**

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 20)**

బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని మండల విద్యాధికారికి విన్నపత్రం అందజేసిన రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రైవేట్ పాఠశాలల ఫీజులను తగ్గించాలని ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సంటెన్న, బీఆర్ఎస్వి నాయకులు కొమ్ము రంగస్వామి, బండారి అభిషేక్ కిరణ్ రాంప్రసాద్ నరసింహ చక్రవర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# అర్పిఐ నూతన జిల్లా అధ్యక్షునిగా దూడెం తిరుపతి

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 20 2026:**



మందమర్రి మార్కెట్ లోని ఆర్పిఐ అత వాలే పార్టీ కార్యాలయంలో శనివారం రోజు సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని దూడం తిరుపతిని శాలువాతో సత్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పాత కమిటీని రద్దు చేస్తు మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా దూడం తిరుపతిని నియమించారు పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త తమ శక్తివంతమైన మేరకు పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు అంతేకాకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజాల పక్షాన నిలబడి పోరాటం చేయాలని ప్రతి కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు అనంతరం మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా దూడెం తిరుపతికి నియామక పత్రాన్ని అందజేశారు. నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన జిల్లా అధ్యక్ష పదవిని దుర్వినియోగం చేయకుండా పార్టీ కోసం కష్టపడతానని ఈ సందర్భంగా తిరుపతి అన్నారు. కార్యక్రమంలో చంద్రగిరి చక్రపాణి అట్వాల్ అనిల్ కుమార్ ఎండి యాకూబ్ కన్నూరి కృష్ణ పులిపాక శ్రీనివాస్ చింతల రాజ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు

**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటో సౌకర్యం**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 20 :**



ఆలూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామం పరిధిలోని వడ్డెర కాలనీ మరియు తాండా వాసుల విద్యార్థుల కోసం గ్రామ సర్పంచ్ తోగర్ల భూషణ్ స్వయంగా తన సొంత ఖర్చులతో ఆటో వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తోగర్ల భూషణ్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను సురక్షితంగా, సమయానికి స్కూల్‌కు చేరవేసే విధంగా ఈ ఆటో సేవను ప్రారంభించామని, విద్యార్థుల విద్యాభివృద్ధి దృష్ట్యా రవాణా సమస్యలు ఎదురుకాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు వడ్డెర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువ కార్మికుడు మృతి

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 20 2026:**



మందమర్రి పట్టణంలో మూడవ జూన్ కు చెందిన కుంభం రాజు 29 గోదావరిఖనిలో రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తన స్నేహితులను కలిసి విందుకు వెళుతున్నానని తల్లిదండ్రులకు చెప్పి ద్విచక్ర వాహనంపై గోదారికానికి వెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో మేకల వ్యాను ఢీకొనడం తో తీవ్ర గాయాల పాలు అయ్యారు. రోడ్డుపై పడి ఉన్న రాజును పోలీసులు గమనించి మందమర్రి లోని కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడు మంద వారి ఏరియాలోని కాసిపేట గనిలో జనరల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. దీనితో కాస్పేట గనిలో తోటి ఉద్యోగులు రాజ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన ఉన్నటువంటి మూడవ జోనులో విషాదం అలముకుంది . కొడుకు కోసం తల్లిదండ్రులు వినిపిస్తున్న దృశ్యం అందర్నీ కంటతడి పెట్టించింది. ఈ మేరకు గోదావరిఖని పోలీసులు కేసు నమోదు చేసుకోరు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైనటువంటి మేకల వ్యాను డ్రైవర్ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ప్రైవేట్ పాఠశాలలపై ఎంఈఓ మౌనమెందుకు

**టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్ ఆగ్రహం**

**- పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి**

**- జీవో నెం.42 ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై విచారణ జరపాలని డిమాండ్**



**ఉప్పల్, జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయాలు కొనసాగుతున్నా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని బోడుప్పల్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్ ఆరోపించారు.బోడుప్పల్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవో నెం.42ను ఉల్లంఘిస్తూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నాయని తెలిపారు.మేడిపల్లి మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఈ వ్యవహారంపై మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. జీవో నెం.42లో ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై, బెల్ట్ తదితర అంశాలపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రామోల శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడకుండా పర్యవేక్షణ పెంచాలని కోరారు.

# రామాపురం ఉపాధ్యాయ ఉద్యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి సన్మానం

**చిలుకూరు:- జూన్ 20 (మీడియా టుడే )**

చిలుకూరు మండల విద్యాధికారిగా జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ నుండి బాధ్యతలను స్వీకరించిన జడ్పీహెచ్ఎస్ రామాపురం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివ కుమారికి గౌరవ సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతు శివకుమారి మేడం ఏ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయ వృత్తి మీద ఉన్న నిబద్ధత గౌరవంతో పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని దృఢ సంకల్పంతో తన బాధ్యతను నిర్వహిస్తారు ఏ గ్రామం స్కూల్లో పనిచేసిన అక్కడ గ్రామా సర్పంచ్ మరియు గ్రామ పెద్దలతో మమేకమై స్కూల్లో ఏమన్నా అవసరాలు ఉన్నాయో తెలుసుకుని వారి వంతు సహాయం చేస్తూ గ్రామ పెద్దల ద్వారా డొనేషన్లు కలెక్ట్ చేస్తూ ఆ స్కూల్ ని అభివృద్ధి బాటలో నడిపించుటకు చాలా ఆసక్తి చూపిస్తారని కొనియాడారు ఇట్టి సందర్భంగా రామాపురం ఉద్యోగ మిత్ర మండలి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాయిలి రమేష్, షేక్ జబ్బార్, ఉపాధ్యక్షులు ఆరె నాగరాజు, వేమూరి జానకిరామ్, తిపిరిశెట్టి యల్లయ్య, ఆరె బాబు,యం.పాపారావు ఇతర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు



## నీట్-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు

# సంగారెడ్డి జిల్లా పోలీసుల విస్తృత భద్రతా ఏర్పాట్లు

**సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక పోలీసు పర్యవేక్షణ, 150 మంది పోలీసులతో పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత**

**పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో : జూన్20.**



ఆదివారం నిర్వహించనున్న నీట్-యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాల -- సంగారెడ్డి--1, జేఎన్‌టీయూ -- 2 కేంద్రాలు, కేంద్రీయ విద్యాలయం (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) -- 1, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), సంగారెడ్డి -- 1, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతిరెడ్డిపల్లి -- 1, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల -- 1, ప్రభుత్వ మహిళల జూనియర్ కళాశాల -- 1, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) పటాన్‌చెరు -- 1. మొత్తం =9 కేంద్రాలలో 2,924 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా లో ఉన్న పలు పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అక్కడి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు జరుగనున్న ఈ పరీక్షకు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడం నిషేధమన్నారు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు సేవలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని, ఎలాంటి సిగ్నల్స్ అందకుండా జామర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు మరియు ఇన్విజిలేటర్లు ఎవరూ ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హెచ్చరించారు.నీట్-యూజీ 2026 అభ్యర్థులకు సూచనలు:అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డ్‌తో పాటు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు తీసుకురావాలిపాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు -- 2, పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో -- 1 తీసుకురావాలిపారదర్శక వాటర్ బాటిల్ మాత్రమే అనుమతించబడుతుంది మెటల్/బంగారు/వెండి నగలు, గడియారాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధంషూస్, సాక్స్ ధరించడం అనుమతి లేదు (సాధారణ చప్పులతో మాత్రమే అనుమతిస్తారు) నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి -- ఆలస్యంగా వచ్చిన వారికి ప్రవేశం లేదుఅడ్మిట్ కార్డ్‌లో సూచించిన ఎన్‌టీఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలిఅభ్యర్థులు ఎటువంటి ఆందోళనలకు లోనవకుండా, నిబంధనలు పాటిస్తూ పరీక్షకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సందర్శనలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రామునాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు

**కేంద్రం కోటాతోనే పరిమితం చేయడం రైతు వ్యతిరేక నిర్ణయం.**

**కేంద్రంపై ఒత్తిడి తేవడంలో ప్రభుత్వం విఫలం**

**రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది...**

**రైతుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం..**





**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 20**

తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు.శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయగా, ప్రస్తుతం రైతులను సంక్షోభంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతే కేంద్రబిందువుగాపాలన సాగిందని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకు పైగా జమ చేసి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తోందని ఆరోపించారు.గతంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామనడం అత్యంత బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని చెప్పారు.తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి.ఉదయ్ కుమార్,జుబెర్ అహ్మద్, నాయకులు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, కిష్టయ్య,భీమరి.కిషోర్,పట్లోరి. రాజు,మోహన్ నాయక్,సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముగిసిన ఎల్లమ్మ దేవాలయ 15 వార్షికోత్సవం

**మెదక్ జిల్లా. నర్సాపూర్ మీడియా టుడే జూన్ 20**

స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు నిన్న ప్రారంభమై, ఈరోజు కుంకుమార్చన, పూజలు తదితర కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణతో ముగి. మొదటి రోజు అయిన నిన్న గణపతి పూజ, నవగ్రహ మంటపారాధనలతో పాటు రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్ని స్వామి వారి కల్యాణోత్సవం జరుగగా కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి తమ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి ఆశీర్వాదం పొందారు. సాయంత్రం జరుపుకున్న ఊరేగింపులో.. పట్టణంలోని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసుకున్నారు. నేటి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమంలో మహిళలతో పాటు, గౌడ సంఘం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేసుకున్నారు.



# నీట్ పరీక్ష నిర్వాహనకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఎస్పీ - జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాల ఏర్పాటు

పరీక్షనిబంధనలు తప్పనిసరి పాటించాలి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 20 మీడియా టుడే

వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) స్నేహ మెహ్రా సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు పరీక్ష నిర్వాహణకు సంబంధించిన ఏర్పాట్లు, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను తనిఖీ చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పూర్తి స్థాయి లో చెక్ చేయాలని ఎస్పీ ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని పేర్కొన్నారు.పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డి ఎస్ పి అంజయ్య, సిటీ కో ఆర్డినేటర్ సాయి లత, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, నెమతి హోలీ సంబంధిత శాఖల అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజల కళ్ళలో వెలుగు.. ప్రజల గుండెల్లో భూక్య జంపన్న



ములుగు మున్సిపాలిటీ ములుగు జూన్20(మీడియా టుడే)

రెండున్నరేళ్లలో ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో 29 సార్లు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకు 4032 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం 17,352 మందికి ఆరోగ్య పరీక్షలు చేయించిన భూక్య జంపన్న ప్రజాసేవలో మరో మైలురాయి.. భూక్య జంపన్న సేవ యజ్ఞానికి ప్రజల జేజేలు వేల కుటుంబాల ఆశాకిరణం భూక్య జంపన్న సేవలందించి పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్న జంపన్న అంటూ ఆశీర్వదిస్తున్న వృద్ధులు29వ విడత ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రత్యేక బస్సులో ప్రజలతో కలిసి ప్రయాణం చేసిన జంపన్న ఆపరేషన్ తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరిస్తూ ప్రజలతో ప్రత్యేక బస్సులో ప్రయాణించి విజయవంతంగా ములుగు చేరుకున్న ప్రజలు ములుగు జిల్లాలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు వేలాది మంది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసుకున్న వృద్ధులు, ప్రజలు తమ సొంత గ్రామాలకు చేరుకుని ఆనందం వ్యక్తం చేశారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జంపన్న చేపట్టిన ఈ సేవా యజ్ఞం జిల్లాలో విశేష ఆదరణ పొందుతోంది. చికిత్స కోసం అవసరమైన ఆసుపత్రులకు తరలించడం నుంచి ఆపరేషన్లు పూర్తయ్యాక సురక్షితంగా తిరిగి గ్రామాలకు చేర్చడం వరకు ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని లబ్ధిదారులు తెలిపారు.గత రెండున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు 17352వేల మందికి పైగా ప్రజలకు బీపీ, షుగర్, ఇతరేతర పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు , ఇప్పటిదాకా 4,032 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు నిర్వాహకులు భూక్య జంపన్న వెల్లడించారు. దీంతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, జంపన్న తమ ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలిచి, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవ చేస్తున్నారని కొనియాడారు.ఆయన సేవలకు కృతజ్ఞతగా వృద్ధులు ఆశీర్వదించారు.భూక్య జంపన్న నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రజలకు ఇంకా సేవ చేస్తున్న జంపన్నకు భవిష్యత్తులో మరింత బాధ్యతలు వస్తే పేదలకు మరింత న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కంటి చూపు సమస్యల గురించి ఎక్కడ చర్చ జరిగినా గుర్తుకు వచ్చే పేరుగా జంపన్న నిలుస్తున్నారని, వేలాది మందికి వెలుగులు పంచుతున్న ఆయన సేవా యజ్ఞం జిల్లాలో ఆదర్శంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు

# సమస్యలుంటే సంకోచించవద్దు

నేరుగా తెలియజేయండియూనిఫామ్‌కు గౌరవం తీసుకొచ్చేలా విధులు నిర్వహించాలి

పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సంక్షేమంపై అదనపు ఎస్పీ ప్రత్యేక సూచనలు

పరేడ్ ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, ఐక్యత పెంపొందుతుంది అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 20

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హైరార్కీ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, అధికారులు ఇచ్చే ఆదేశాలను ప్రతి పోలీసు సిబ్బంది విధిగా పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో కొన్నిసార్లు 10 నుంచి 12 గంటలపాటు పనిచేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు పరేడ్ ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు.యూనిఫామ్ అంటే కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది పోలీసు శాఖలోని యూనిఫార్మిటీ, క్రమశిక్షణ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది యూనిఫామ్‌కు ఉన్న గౌరవాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మహిపాల్ మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆయన లేని లోటును వారి కుటుంబానికి ఎవరూ భర్తీ చేయలేరన్నారు. ఇలాంటి అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రతి పోలీసు ఉద్యోగి శాలరీ ప్యాకేజీ సౌకర్యం కలిగిన బ్యాంకు ఖాతాను కలిగి ఉండేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా హోంగార్డు సిబ్బంది కూడా హెచ్‌డీఎఫ్‌సీ (ఎఆఖీజ), యాక్సిస్ (ాజఖఇం) బ్యాంకులు అందిస్తున్న శాలరీ ప్యాకేజీల్లో తమ ఖాతాలను మార్చుకోవాలని సూచించారు. ఈ ప్యాకేజీల ద్వారా లభించే ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు అనుకోని ప్రమాదాల సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. అదనపు ఎస్పీ పోలీసు సిబ్బందికి ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో మొదట కొంత లాభం వచ్చినట్లు చూపించి ఆకర్షిస్తారని, అనంతరం భారీ మొత్తంలో ఆర్థిక నష్టాలు ఎదురై తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా కొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య వంటి దురదృష్టకర నిర్ణయాలకు కూడా పాల్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని సూచించారు.అలాగే, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి నేరుగా తెలియజేయాలని అదనపు ఎస్పీ సూచించారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరేడ్‌లో డియస్పి ప్రసన్న కుమార్, ఆర్ఐ లు శైలెందర్, రామకృష్ణ, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించాలి

ప్రతి ఒక్కరు వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 20 మీడియా టుడే

వనమహోత్సవం 2026 లక్ష్యాలను పూర్తి చేయాలని, వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, వివిధ శాఖలకు నిర్దేశించిన మొక్కలు నాటడం, మరియు సంరక్షణ లక్ష్యాలను తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారిసంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో వన మహోత్సవం--2026 ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, హరిత విస్తీర్ణం పెంపు, భూగర్భ జలాల సంరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖకు కేటాయించిన మొక్కల నాటకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అటవీ శాఖతో సమన్వయం చేసుకొని అవసరమైన మొక్కల సరఫరా, నాటడం , సంరక్షణ చర్యలను పక్కాగా అమలు చేయాలని, నాటిన మొక్కల మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు కంచెలు ఏర్పాటు చేయడం, నీటి వసతి కల్పించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పంచాయతీరాజ్, మున్సిపల్, విద్య, వ్యవసాయం, ఉద్యానవన, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, నీటి సరఫరా తదితర శాఖలు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రహదారి పక్క ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.వన మహోత్సవం--2026ను ప్రజా భాగస్వామ్యంతో ఉద్యమంలా నిర్వహించి, ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను శాతం వందకు వంద పూర్తి చేయడంతో పాటు మొక్కల మనుగడను కూడా నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నాటిన మొక్కల జీవన శాతాన్ని పెంచేందుకు నీటి సౌకర్యం, రక్షణ కంచెల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు వనమహోత్సవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండలం వారిగా లక్ష్యం మేరకు ఫిట్టింగ్ మొదలు పెట్టాలని ,జిల్లాను పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కలెక్టర్ కోరారు.మండల స్థాయి అధికారులు మీ మీ మండలాలలో ఉన్న రెసిడెన్షియల్ ను ప్రతి రోజు క్షేత్ర స్థాయి లో పరిశీలించి , విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారము అందించాలని , డైట్ చెక్ చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. వర్షా కాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని , మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ అధికారుల తోమాట్లాడి తగు చర్యలు తీసుకోవాలనిఅధికారులకు ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రజా పాలనలో చేసిన కార్యక్రమ వివరాలకు సంబంధించి రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు.సమావేశములో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,డి ఆర్ ఓ నర్సింహ లత , జూమ్ ద్వారా అన్ని మండలాల ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసిన విద్యార్థులు

- ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెంపునకు యోగా ఎంతో ఉపయోగకరం: ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్



ఉప్పల్, జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డా. కె. విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, భాగ్య హెల్త్ క్లబ్ తరపున డా. ఆర్. చంద్రశేఖర్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి పెంపు కోసం ప్రతిరోజూ యోగా చేయాలని సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎదురవుతున్న అనేక ఆరోగ్య సమస్యలకు యోగా మంచి పరిష్కార మార్గమని వివరించారు.అంతర్జాతీయ యోగా పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించిన కళాశాల బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి వి. శ్రీకాంత్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఇది కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి శ్రీకాంత్ విద్యార్థులకు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి వివిధ యోగాసనాలను చేయించారు. ఈ కార్యక్రమంలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ సమన్వయంతో పూర్తి చేయాలి

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సహకరించాలి

మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి



ములుగు కలెక్టరేట్ జూన్20(మీడియా టుడే)

బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్‌లో బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.మిల్లింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం, మిల్లర్లు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం మెరుగ్గా ఉంటే ప్రక్రియ మరింత వేగవంతంగా పూర్తవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్, డి యం కృష్ణ వేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ పి నేలకొండపల్లిమండల అధ్యక్షుడిగా బొడ్డుబాబురావు



నేలకొండపల్లి జూన్,20మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడిగాబొడ్డు బాబురావు ఎన్నిక అయ్యారు. మండలంలోనిపైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ పేద ప్రజలకు అండగా నిలిచారు. సెక్టార్ అధ్యక్షుడిగా,మండల ప్రధాన కార్యదర్శిగా బాబురావు అంచెలంచెలుగా ఎదిగినారు. వారి సేవలను గుర్తించిన పార్టీ నేలకొండపల్లిమండల బిఎస్ పి అధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా బొడ్డుబాబురావు మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నన్ను పార్టీ మండల అధ్యక్షుడుగాని యమించినందుకుపార్టీ రాష్ట్ర,జిల్లా.నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేలకొండపల్లి మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా కార్యదర్శులు బి.ఉపేందర్, కారుమంచి నాగరాజు, కోటయ్య, సతీష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన

రూ.500 కోట్లతో చెరువు ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేలా ప్రణాళికలు

కింది బజార్ చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం పరిశీలించిన జగ్గారెడ్డి,నిర్మల

నవీణా,ఫైనాన్స్,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూన్20. సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ చెరువును రూ. 500 కోట్లతో అభివృద్ధి చేసే దిశగా జగ్గారెడ్డి, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి వేగం పెంచారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హంగులతో కింది బజార్ చెరువును అభివృద్ధి చేసేలా చేపట్టాల్సిన పనుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. కిలోమీటరున్నర పొడవున ఉన్న చెరువు కట్టను అభివృద్ధి చేయడంతో పాటు, నెక్లెస్ రోడ్, పార్కులు ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు. సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలతోపాటు, హైదరాబాద్ నుంచి వచ్చే వారికి ఆహ్లాదం పంచేలా కింది బజార్ చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనత్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కింది బజార్ చెరువు కట్ట పనులకు శంకుస్థాపన చేసేలా జగ్గారెడ్డి పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన అన్ని ప్రతిపాదనలు పూర్తి చేయాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులను సూచించారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఈ ప్రాంతాన్ని అందుబాటులోకి తేవాలన్నారు.చెరువు వద్దకు వెళ్లి.. పరిశీలన!సమీక్ష నిర్వహించిన అనంతరం జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతో కలిసి కింది బజార్ చెరువు కట్ట వద్దకు వెళ్లారు. అలుగు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏమేం పనులు చేయాలనే అంశమై ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శన

**- సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కళాకారుల నృత్య ప్రదర్శన**

**- కళాకారులను అభినందించిన ప్రముఖ నాట్య గురువులు**



**ఉప్పల్, జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం కూచిపూడి నాట్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. కూచిపూడి నాట్య గురువు శ్రీలక్ష్మి శాంకరి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాట్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. కళాకారులు గణేశ పంచరత్న, బొమ్మ బొమ్మ, కృష్ణ శబ్దం, సమ్మోహన, గణాధ్యక్ష, త్రిలయ, ఉషోదయ, పంచాక్షరీ, అలరులు కురియగా, ఒకపరి కొకపరి తదితర అంశాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సాయి అనఘా, మనస్విని, శ్రీజ, అనన్య, సహస్ర, నందన, పర్ణిక, శ్రీనిక, అద్విత, శ్లోక తదితరులు తమ నృత్య ప్రతిభను ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి పద్మ కళ్యాణ్, డాక్టర్ జ్యోతి శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు. మినీ శిల్పారామం సాంస్కృతిక వేదిక కళలకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

**నేలకొండపల్లి,జూన్ 20 మీడియా టుడే ప్రతినిధి**




రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ద్వారా మంజూరైన కుట్టు మిషన్ ను నేలకొండపల్లికి చెందిన నిరుపేద మహిళ మన్నె శశికళకు శనివారం స్థానిక సింగారెడ్డిపాలెం ప్రభుత్వపాఠశాలలోనేలకొండపల్లి మండలవిద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా బి.చలపతిరావు మాట్లాడుతూ కుట్టు మిషనద్వారాజీవనోపాధిని పెంపొందించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లిమండలపంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు, సింగారెడ్డి పాలెం ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, నాగమూర్తి.విద్యార్థులుపాల్గొన్నారు.

## శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**జమలాపురం ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శ్రీవారికి ప్రాతఃకాల అర్చనలు సర్వాంగ అభిషేకాలు నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ మేరకు ఉప ఆలయాలను కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పొంగల్ పొంగించి శ్రీవారికి నివేదించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ,ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## ఇందూరు ఇంద్రజాలికులకు రాష్ట్ర రాజధానిలో సత్కారం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 20 :**




తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని శ్రీత్యాగరాయ గానసభ అడిటోరియంలో ఆనందలహరి, భవిరి ఆర్ట్స్, హైదరాబాద్ మెజీషియన్స్, మావా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నిర్వహిస్తున్న త్రీఎం ఫెస్టివల్ ఘనంగా జరుగుతోంది. ఈ ఫెస్టివల్ జూన్ 15 నుంచి జూన్ 21 వరకు జరుగుతూంటే ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులైన మ్యాజిక్, మిమిక్రీ, మైమ్ కళాకారులను సత్కరిస్తున్నారు. అందులో భాగంగా ఇందూరు జిల్లాకు చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు యుగంధర్, రంగనాథ్ తో పాటు వారి శిష్యులు మెజీషియన్ శ్రీనివాసులను శాలువ కప్పి మెమొంటో బహుకరించి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో ప్రముఖ టీవీ యాక్టర్, దర్శకులు రాముడు వసంత్ తో పాటు ప్రముఖ మిమిక్రీ కళాకారులు భవిరి శివ ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ సభలో సీనియర్ మైమ్ కళాకారులు, సినీ నటులు జెన్ని మైమో మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, మావా అధ్యక్షులు జీ.వీ.యన్. రాజు, ప్రముఖ నిర్మాత, దర్శకులు, ఆల్ రౌండర్ మల్లం రమేష్ తో పాటుగా హైదరాబాద్ జిల్లా జడ్జ్ మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ పాత్రికేయులతో మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం జరిగిన త్రీ ఎం ఫెస్టివల్ ఇప్పుడు వారం రోజులు పాటు సప్తాహం పేరుతో నిర్వహించటం ఎక్కువమంది కళాకారులను ప్రోత్సహించినట్లు అవుతుందని అన్నారు.

## శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**మీడియా టుడే,జూన్ 20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తోటకూర యాదయ్య, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ లక్ష్మణ్, మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. యోగా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం కింద విద్యార్థులను సమీకరించడం

**గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రులను బలోపేతం చేయడం**

**పీఓ ఐటీడీఏ ఏటూరునగరం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్**



**ములుగు జిల్లా మంగపేట మండలం జూన్20(మీడియా టుడే)** మశీగపేట మండలం, బ్రహ్మణపల్లి మరియు చుంచుపల్లిలోని ఆశ్రమ్ హైస్కూల్ బాలుర ట బాలికల పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూరునగరం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాలలు, టాయిలెట్ బ్లాక్‌లను తనిఖీ చేసి, అవసరమైన వస్తువులను ఏర్పాటు చేయాలని, ప్రాంగణం లోపల మరియు బయట శుభ్రపరిచే పనులు చేపట్టాలని ఇద్దరు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరు, టాయిలెట్లకు నీటి సరఫరా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. గ్రామాలు/నివాస ప్రాంతాలలో పర్యటించేటప్పుడు బడిబాట కార్యక్రమం కింద విద్యార్థులను సమీకరించి, విద్యార్థుల సంఖ్యను పెంచాలని అందరినీ ఆదేశించారు. వంటగది షెడ్లలో ఆహార వంటను తనిఖీ చేసి, మెనూ ప్రకారం వంట చేస్తున్నారో లేదో ధృవీకరించాము మరియు వంటగది పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని వార్డెన్లను ఆదేశించారు. తదనంతరం, బ్రహ్మణపల్లి మరియు చుంచుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ధృవీకరించారు మరియు సిబ్బంది అందరూ విధులకు హాజరవుతున్నారా లేదా అని విచారించారు మరియు గైర్హాజరైన సిబ్బంది నుండి వివరణలు కోరాలని ఐటీడీఏ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ వార్డులు, డిస్పెన్సరీలు, మందుల నిల్వ మరియు ల్యాబ్‌లను తనిఖీ చేసి, పడకల లభ్యత, ల్యాబ్‌లో పరీక్షల కోసం మందులు, రియేజెంట్లు, పరీక్షల రకాలు, మందుల గడువు తేదీని సరిగ్గా తనిఖీ చేయడం మొదలైన వాటిపై విచారించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, నిర్ణీత సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని మరియు వారానికి ఒకసారి గ్రామాలు మరియు గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో శిబిరాలను నిర్వహించాలని వైద్య అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు.

# రాజీతో వివాదాలకు ముగింపు.. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**- 147 కేసులు పరిష్కారం. - 3.55 లక్షలకుపైగా జరిమానాలు**

**- బ్యాంకు వివాదాల్లో రూ.30.27 లక్షల వసూళ్లు**




**మణుగూరు,జూన్ 20( మీడియా టుడే):** జాతీయ స్థాయిలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం మణుగూరు ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో భారీ స్థాయిలో పెండింగ్ కేసుల పరిష్కారం జరిగింది. రాజీ, నేర అంగీకారం, జరిమానాల ద్వారా గణనీయ సంఖ్యలో కేసులు పరిష్కారమై, కక్షిదారులకు సమయం, ధన వ్యయం ఆదా కావడంతో పాటు న్యాయస్థానాలపై ఉన్న భారం కూడా తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మణుగూరు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కంబపు సూరిరెడ్డి మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కేసులను పరస్పర రాజీతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని చెప్పారు. దీంతో కక్షిదారులు న్యాయస్థానాల చుట్టూ తిరిగే అవసరం తగ్గడంతో పాటు సమయం, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సఖ్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

**2,199 కేసుల్లో 147 కేసులకు పరిష్కారం...**

మణుగూరు న్యాయస్థానం పరిధిలో పోలీసు, చెక్కు బాకీ, భరణం, గృహ హింస, మద్యం నిషేధ శాఖలకు సంబంధించిన మొత్తం 2,199 కేసులు పెండింగ్‌లో ఉండగా, జాతీయ లోక్ అదాలత్ ద్వారా 147 కేసులు పరిష్కారమయ్యాయి. వాటిలో 94 పోలీసు కేసులు, 2 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం కాగా, అందులో 42 పోలీసు కేసులు పరస్పర రాజీ ద్వారా ముగిశాయి. మిగిలిన 52 కేసుల్లో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో న్యాయస్థానం మొత్తం రూ.1,15,000 జరిమానా విధించి కేసులను కొట్టివేసింది. రెండు చెక్ బౌన్స్ కేసుల్లో ఇరుపక్షాలు రాజీ కుదుర్చుకున్నాయి. అదేవిధంగా 385 పెట్టి కేసులు పరిష్కారమై రూ.2,16,000 జరిమానా వసూలు చేయగా, 213 ఈ-పెట్టి కేసులు పరిష్కారమై రూ.24,700 జరిమానా విధించారు. బ్యాంకుల ముందస్తు వివాద పరిష్కారానికి సంబంధించిన 55 కేసులు పరిష్కారమవగా, సంబంధిత బాకీదారులు మొత్తం రూ.30,27,800 చెల్లించడంతో కేసులు ముగిశాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మధు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, న్యాయవాదులు సంధ్య, నాగార్జున్ రెడ్డి, సర్వేశ్వరరావు, రాము, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత కక్షిదారులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణం స్థలం కబ్జా

**తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల ఫిర్యాదు**

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో/జిన్నారం, జూన్ 20.**

బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ (బీరప్ప బస్తి) ప్రాంతంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు జిన్నారం తహసీల్దార్ అంథోనికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు. బీజేపీ నాయకుల వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 284లో సుమారు 0.27 ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించేందుకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, బీరప్పగడ్డలోని స్థలం ప్రస్తుతం కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి



వెళ్లిందని ఆరోపించారు. క్రీడా ప్రాంగణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని కొందరు ఆక్రమించి వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని, అక్కడ ప్రైవేట్ వ్యాపార కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను ఈ విధంగా కబ్జా చేయడం వల్ల యువతకు అందాల్సిన క్రీడా వసతులు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే స్పందించి క్రీడా ప్రాంగణ స్థలాన్ని కబ్జాల నుంచి విముక్తి చేయాలని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల రక్షణలో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, గ్రామీణ క్రీడా అభివృద్ధికి ఆటంకం కలిగించే చర్యలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి, బొల్లారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామ ఉపసర్పంచ్ ల సంగం అధ్యక్ష కార్యదర్శులను రాష్ట్ర ఉపాధ్యక్షులు బందుయా కయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు సాంబశివరావు ఆధ్వర్యంలో అధ్యక్షులు యరమల భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాయల రామచంద్రరావును సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక మండల కేంద్రమైన రైతు వేదిక లో ఉప సర్పంచుల అధ్యక్ష కార్యదర్శులఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎన్నిక కాబడిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచులు ఉప సర్పంచులు సమన్వయంతో పని చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ అవరోధాలు సృష్టించకుండా కలిసిమెలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచుల చెక్ పవర్ గురించి అనేక అపోహలు సందేహాలు ఉన్నాయని అవి వాస్తవం కావని మీ పవర్ కొచ్చిన ముప్పేమి లేదని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులుగా కోటా ఆదాము,సహాయ కార్యదర్శి గద్దల స్వర్ణ కుమారి, ప్రచార కార్యదర్శిగా షేక్ షా భాషను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అభ్యర్థులు మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతను అంకిత భావంతో నెరవేరుస్తామని అందరి చూచిన సలహాలతో పనిచేస్తామని ఈ సందర్భంగా మాకు ఈ పదవులు అప్పజెప్పినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల ముందుంచాలి

**- మోడీ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**- రాష్ట్ర కార్యదర్శి కరణం సాయి పరిణితి - బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో నేతల పిలుపు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 20(మీడియా టుడే):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం సాయి పరిణితి పేర్కొన్నారు. శనివారం జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని బలహీనపరిచిందని, రైతు భరోసా అమలులో విఫలమైందని, ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. అలాగే ఉద్యోగాల కల్పన కోసం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఇప్పటికీ అమలు కాలేదని, దీంతో యువత నిరుద్యోగ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కే.వి.రంగా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మ, పొడియం బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యం బిక్షపతి, కొత్తగూడెం కార్పొరేషన్ నాలుగో డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ మోహన్ కృష్ణ, డాక్టర్ వెంకన్న, భోగి కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు భూక్య దివ్యశ్రీ, జిల్లా కార్యాలయ కార్యదర్శి కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# గో టు విలేజ్ కార్యక్రమం

**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను ఉపయోగించుకునేలా చైతన్యం చేయడం కోసం గో టు విలేజ్ కార్యక్రమం.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం రోజు ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో గో టు విలేజ్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగినది.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థు.లు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు,జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ గద్దెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణంలో చేపట్టి,ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీనిలను ఏర్పాటు చేసుకోవాలని గో టు విలేజ్ కార్యాచరణలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, గ్రామ సర్పంచ్ మరియు ఎంఆర్పిఎస్ మండల శాఖ అధ్యక్షులు కర్ణాకర్ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు బిర్రు కరుణాకర్ మాదిగ,నల్ల రాజు మాదిగ,కోట గణేష్ మాదిగ, టోట్ల హరీష్ మాదిగ,నల్ల నర్సింహ్మా మాదిగ, సాయి మాదిగ,సాంబయ్య మాదిగ,తదితరులు పాల్గొని దళిత రత్న అవార్డు తీసుకున్న బిర్రు మహేందర్ మాదిగని మరియు నూతనంగా గెలిచిన సర్పంచ్ జెర్రిపోతుల కర్ణాకర్ మాదిగనీ కార్యక్రమం అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది

## మహిళా సాధికారతపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేసిన మహిళలు

**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి,రాయిపల్లి, తిమ్మాపూర్ గ్రామాల మహిళా సంఘ సభ్యులకు మహిళా సాధికారతపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.
బోస్కో సేవా కేంద్రం వారి ప్రాజెక్టులో భాగంగా నీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ మహిళలకు స్వయం సాధికారత, ఆర్థిక స్వావలంబన, నాయకత్వ లక్షణాలు, చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నుండి సుమారు 40 మంది మహిళా సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్లు మహిళలకు స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు లింకేజీ, చిన్న వ్యాపారాలు ప్రారంభించే విధానాలు, గృహ హింస నిరోధక చట్టం.. , మహిళా హెల్ప్‌లైన్ 181 వంటి అంశాలపై అవగాహన కల్పించారు.నీడ్స్ ఎన్జీవో డైరెక్టర్ కె. శ్రీశైలం మాట్లాడుతూ, "బోస్కో సేవా కేంద్రం సహకారంతో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తాం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నదే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, తమ గ్రామాల్లో ఇతర మహిళలకు కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండలం ఎంపీడీవో జె రాములు నాయక్,వి లీడ్ ప్రాజెక్టు రీజనల్ కోఆర్డినేటర్ ఎస్.అంబేద్కర్, స్టేట్ కోఆర్డినేటర్ ఏ. శిరీష, సర్వేపల్లి గ్రామ సర్పంచి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, జ్యోతి, పార్వతమ్మ,స్థానిక నాయకులు, నీడ్ ఎన్జీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గనగాని మాధవి సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం


**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ (2019-2024) మరియు గనగాని ఫౌండేషన్ చైర్మన్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ జర్మనీ పీస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ పట్టణంలో జేమ్ పార్క హోటల్లో విశ్వవిద్యాలయం ప్రతినిధులు ప్రొఫెసర్ ః డాక్టర్ ఎన్ చల్లాద్రి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ ప్రమోద్ రాజేందర్,చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యు ఎన్ డాక్టర్ డి లక్ష్మీకాంతం,డైరెక్టర్ గొల్లపూడి వెంకటరత్నం,చేతుల మీదుగా గనగని మాధవి మల్లేశం గౌడ్ కి గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం గర్వంగా ఉందని ఇది గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు సహకరించడం వలనే నాకు ప్రజా సేవా చేసే అదృష్టం లభించడం జరిగిందని పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడం మాకు ఆనందంగా ఉంటుందని జర్మనీ పీస్ విశ్వవిద్యాలయం శనివారం రోజు మా సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం మాకు మరింత ఉత్సాహంతో బాధ్యతను పెంచిందని అన్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మంత్రి సీతక్కను కలిసిన రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ నాయకులు

**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని 10 సంవత్సరాలుగా పోరాడుతున్నా ఎలాంటి ఫలితం లేదని, ఇప్పటికైనా ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఆలేరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ నాయకులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కోరారు. ఆలేరు ఎంపీడీవో కార్యాలయానికి సీతక్క వచ్చిన సందర్భంగా పోరాట కమిటీ నాయకులు అక్కడికి వెళ్లి వారికి రెవెన్యూ డివిజన్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ కళ్లెపు అడివయ్య, చెక్క వెంకటేష్ బేజాడి కుమార్, కేమిడీ ఉప్పలయ్య, సలీం, పద్మ సుదర్శన్, రాచకొండ ఉదయ్, సముద్రాల సత్యం, సిహెచ్ కనకయ్య, వడ్డమాని బాలరాజు, సుంచు రాములు, తమ్మడి రమేష్, అంజి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చంద్రబాబు ఆడుతున్న నాటకంలో భాగమే వడ్ల కొనుగోలుపై కుట్ర



**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం నిబంధన ప్రకారమే వడ్లు కొనుగోలు చేస్తామని రాష్ట్రప్రభుత్వం తీర్మానం చేయడమంటే తెలంగాణ ప్రజలనే కాదు తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేయడమేనని యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఫోన్నెబోయిన రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్లు కొణతం యాకుబ్ రెడ్డి,తిపిరెడ్డి మేఘ రెడ్డిలు అన్నారు. తెలంగాణ ప్రజలు టిడిపి పార్టీని తరిమికొట్టారు. బిజెపి పార్టీని అదరిస్తాలేరన్న అక్కసు కడుపులో పెట్టుకొని మోడీ, చంద్రబాబు ఆడుతున్న నాటకంలో భాగమే వడ్లపై ఈ కుట్ర అని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నిపథకాలను ఆపే ఆలోచన జరుగుతుంది అన్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వరు. సకాలంలో సాగునీరు అందదు,విత్తనాలు, యూరియా కొరత,పంటలు పండిన కొనరు. చేతగాక పోతె ప్రభుత్వాన్ని రద్దు చేయండి అని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఉన్నప్పుడు అన్ని విధాలుగా సంతోషంతో ఉన్న తెలంగాణ రైతులను ఎందుకు ఈరోజు బజారున పడేస్తున్నారో ప్రజలు గమనించి కాంగ్రెస్ బిజెపి పార్టీలను రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శీను,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు మెండు చంద్రశేఖర్ రెడ్డి,దొండబోయిన మల్లేష్,బందెల శీను,పోన్నె బోయిన మచ్చగిరి,దాసరి నవీన్, దాసరి నరేష్,కాల్వ శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# 2028లో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ను నిలబెట్టడమే మోడీ లక్ష్యం

## యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రగాని సందీప్ గౌడ్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 20)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పాలనకు 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎన్ అరవింద్ నేతృత్వంలో యువశక్తి -భారత భవిష్యత్తు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రగాని సందీప్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రజాసేవ పరమావధిగా దేశ నిర్మాణము ఏకైక లక్ష్యంగా విశ్వాసం అభివృద్ధి ప్రజా సంక్షేమ పాలనలో 58 కోట్ల జనధన్ బ్యాంక్ అకౌంట్ లతో జన్ధన్-ఆధార్-మొబైల్ త్రయం ఆధారంగా 51 లక్షల కోట్లు వారి ఖాతాలకు(ఐడీ) బదిలీ జరిగిందని 2014లో స్టాండ్ అప్ ఇండియా ద్వారా ఎస్సీ/ఎస్టీలకు 15 వేల కోట్ల రుణాలతో ప్రారంభమై 2026 వరకు మంజూరు చేసిన మొత్తం రుణాలు 61 వేల కోట్లకు చేరిందని ప్రత్యక్ష నగదు బదిలీ(ఐడీ) 2014లో 56 పథకాలు ప్రారంభమై నేడు 325 చేరుతుందని ఫిబ్రవరి 13 2026 ప్రారంభమైన పీఎం రాహత్ పథకంలో రహదారి ప్రమాద బాధితులకు ఏడు రోజులపాటు 1,50,000 విలువైన నగదు రహిత చికిత్స సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని 2.2 లక్షల అంకుర సంస్థల నమోదుతో 23 లక్షలకు పైగా యువతకు ఉద్యోగాలు సృష్టించబడ్డాయని 2014లో 1 జిబి డేటా 269/- నుండి నేడు 8-10 కి తగ్గిందని మరి ముఖ్యంగా నగరాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం పెరిగి సమాచారం వనరుల అవకాశాలతో నవలోకం ఆవిష్కృతం అయిందని పేర్కొన్నారు. 2022 అక్టోబర్లో ప్రారంభమైన ప్రధానమంత్రి రోజ్ గారు మేళ 19వ విడతల్లో 12 లక్షల యువతకు ప్రభుత్వ నియామక పత్రాలను అందజేశారని ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా 1.6 కోట్ల అభ్యర్థులు 35 పైగా రంగాలలో శిక్షణ పొందారని తద్వారా ఎం ఎస్ ఎం ఇ లు అంకుర సంస్థల సహకారంతో చిన్న సంస్థలకు రుణ హామీ పథకం పొడగింపు స్టార్ట్ ఆఫ్ ఇండియాలో పన్ను మినహాయింపు 2014 కు ముందు 842 వైద్య కళాశాల నుండి నేడు 2100 చేరుకున్నామని 51000 ఏంబీబీఎస్ సీట్లు 2.5 రేట్లకి పైగా పెరిగి 1.30 వేలకు, పీజీ సీట్లు 31,000 నుండి 86 వేలకు, ఎయిమ్స్ ఆస్పత్రులు ఎనిమిది నుండి 23 కు, గతంలో 35 వేల కోట్ల ఆరోగ్య బ్యానెట్ లక్ష పదివేల కోట్లకు, ఆయుష్ బడ్జెట్ 1200 కోట్ల నుండి 4,500 కోట్లకు చేరిందని చికిత్సలపై ప్రజల స్వంత ఖర్చుల తగ్గింపు 29% నుండి 48 శాతానికి పెరిగిందని ప్రతి లక్ష సజీవ జననాలకు మాతృ మరణాల రేటు 130 నుండి 8వ స్థాయికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఇది దేశ ప్రజల ఆరోగ్యం పట్ల నరేంద్ర మోడీ గారికున్న చిత్తశుద్ధి అని,కాంగ్రెస్ పాలనలో ట్రిలియన్ డాలర్ల జిడిపి కి 60 ఏళ్లు పట్టిందని 2014 నుండి అతివేగంగా 12 ఏళ్ల కాలంలో మూడు ట్రిలియన్ ః నాలుగు నాలుగు ట్రిలియన్ డాలర్ల జీడిపి చేరుకున్నామని ఇదే వేగంతో రాబోయే రెండేళ్లలో భారతదేశం ఐదు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు




ఎలక్ట్రానిక్ రంగం విస్తరించి 25 లక్షల ఉద్యోగాల సృష్టి జరిగిందని ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 0.38 లక్షల కోట్ల నుంచి 3.33 లక్షల కోట్లకు అంటే ఎనిమిది రేట్లు పెరిగాయని ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 1.9 లక్షల కోట్ల నుండి 11.3 లక్షల కోట్లకు పెరిగిందని గ్రామీణ దిగుమతులు తగ్గి ఎగుమతులు పెరగడంతో భారతదేశ తయారీ కేంద్రంగా ఎదుగుతుందని ప్రొడక్షన్ లింక్ ఇన్సెంటివ్ (పి ఎల్ ఐ) పథకం భారతదేశ పారిశ్రామిక ప్రయాణంలో కీలక మార్పులకు ప్రధాన స్తంభంగా మారిందని 11 నెలల దిగుమతులు 94% బాహ్య రుణాలకు సరిపోయే 67 లక్షల కోట్ల విదేశీ మారక నిల్వలు దేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని ప్రపంచా ఆర్థిక సంక్షోభాల తట్టుకునేలా పెరిగిన భారత దేశ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రపంచ రియల్ టైం పేమెంట్ లావాదేవీలు భారతదేశ వాటా 49% చేరుకుందని 2026 మార్చిలో దాదాపు 30 లక్షల కోట్ల రూపాయల విలువైన సుమారు 200300 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయని తద్వారా నగదు వెంట తీసుకెళ్లే ఇబ్బందులు తప్పి మొబైల్ యాప్ ల ద్వారా బ్యాంకు ఖాతాలను సులభంగా నిర్వహించవచ్చని వీధి వ్యాపారుల నుంచి మెగా మార్చవాడ వరకు అంతటా యూపీఐ విస్తరించిందని ప్రపంచంలో జరిగే ప్రతి ప్రతి రెండవ యూపీఐ పేమెంట్ భారత దేశంలోనే జరుగుతుందని దేశంలో 99.9% జిల్లాలో 5స్త్ర సేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ దేశ జనాభాలో 85% మందికి ఉపయోగ పడుతున్నాయని దేశంలో ఇంటర్నెట్ కనెక్షన్ల సంఖ్య 13 కోట్లకు చేరిందని పేర్కొన్నారుఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఓబీసీ ముత్యాల జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు ఎస్.టి.ముజ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ యువ మోర్చా నాయకులు చింతకాయల శివ వెంకటేష్ నాయక్ చంద్రశేఖర్ రాము రాజు నాయక్ చాణక్య వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## - పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 20(మీడియా టుడే):**

ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల పాల్వంచ, శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెం, సింగరేణి ఉమెన్స్ కళాశాల కొత్తగూడెంలలో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్లు, బయోమెట్రిక్ ధృవీకరణ కేంద్రాలు, పరీక్షా గదులు, సీసీ కెమెరాలు, స్ట్రాంగ్ రూమ్, జామర్లు, అలారాలు, గోడ గడియారాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షకు 1,128 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్-163 అమల్లో ఉంటుందని, జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను పరీక్షా సమయాల్లో మూసివేయాలని అధికారులను ఆదేశించారు.ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని, ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్లు ధారాప్రసాద్, పుల్లయ్య, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో అంబరాన్నంటిన మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

**నడిగూడెం, జూన్ 20(మీడియా టుడే)-:**



రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మాత్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి జన్మదిన వేడుకల సంబరాలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హట్టహాసంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు,సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు మండల పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేయడంలో ఈ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాసటగా నిలవాలని కోరారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,చిల్లంచర్ల సత్యనారాయణ,బాణాల నాగరాజ్,రేపాల పురుషోత్తం, పాలడుగు సుబ్బారావు,పాతకోట్ల నాగేశ్వరరావు ఎలుగూరి నాగరాజు,దున్న లింగయ్య,బాణాల సతీష్ కుమార్,గుండు విజయ రామారావు,కత్తి విజయ్,దున్నా రాజు,షేక్ మౌలానా,కంభంపాటి శ్రీనివాస్ కలకొండ ఉపేందర్,యలకా సంజీవరెడ్డి,బోళ్ల సీతారామరెడ్డి, జలాలుద్దీన్,పందిటి శ్యామ్,రేపాకుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు 100 పని దినాలు కల్పించాలి

### సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూన్ 20 (మీడియా టుడే)-:**

ఉపాధి కూలీలు 100 పని దినాలు పూర్తి చేసుకునే విధంగా పనులు కల్పించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువు నందు చేపట్టిన చెరువు పూడిక తీత పనులను ఉపాధి హామీ సోషల్ ఆడిట్ డిఆర్పి డి నరేష్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్పి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన మేరకు కూలీలు పనిచేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ కు సూచించారు.ఈ కార్యక్రమంలో



వారితోపాటు పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టిఏ అంజిరెడ్డి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన యాదగిరిగుట్ట కురుమ సంఘం నాయకులు

**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



హైదరాబాద్ కోకాపేటలో హరీష్ రావుని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కురుమ సంఘ నాయకులు కలవడం జరిగింది .కోకాపేట దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవనం ఆంధ్ర నారాయణ విద్యా సంస్థలకు లీజుకి ఇస్తున్న అధికార పార్టీకి చెందిన బీర్ల ఐలయ్య కురుమ,ఎగ్గే మల్లేశం కురుమ సంఘ చేస్తున్నారని వారి దృష్టికి హరీష్ రావు ద్వారా అసెంబ్లీలో గత ప్రభుత్వం కురుమలను గుర్తించి వారికి ఎమ్మెల్సీ పదవి మరియు సబ్సిడీ ద్వారా గొర్రెల పంపిణీ కార్యక్రమం జరిగింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కురుమలను పట్టించు కోక పోగా కురుమల ఆత్మ గౌరవాన్ని గంగలో కలుపుతున్నారని అన్యాయాన్ని దుర్మార్గమని మాట్లాడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్రె వెంకటయ్య కురుమ,తోటకూరి బీరయ్య కురుమ,మహేందర్ కురుమ,కర్రే శ్రీశైలం కురుమ,చిన్నం శ్రీకాంత్ కురుమ,కర్రే చంద్రశేఖర్ కురుమ, గౌడ కరుణాకర్ కురుమ,గవ్వల భాస్కర్,మోటే సురేష్ కురుమ, స్వామి కురుమ,కురుమ సంఘం మల్లాపురం శేఖర్ కురుమ,కర్రె మల్లేష్ కురుమ పాల్గొన్నారు.

## పలువురీ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్

**గోరి కొత్తపల్లి/పరకాల/మొగుళ్లపల్లి/భూపాలపల్లి రూరల్ మండలాలు**





భూపాలపల్లి/ మీడియా టుడే జూన్ 20 శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వివాహ వేడుకల వివరాలుచెన్నాపురం గ్రామంలో అల్లం భాస్కర్ కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారుపరకాల జిఎంఆర్ గార్డెన్స్ లో జరిగిన రేగొండ మండలం గూడపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సింగరావు కుమారుడి వివాహానికి హాజరైనారు.మొగుళ్ళపల్లి మండలంలోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో జరిగిన కొమ్ము సంజీవ్ జూకల్ కుమారుడి వివాహానికి హాజరైనారు.భూపాలపల్లి రూరల్ మండలం నేరేడుపల్లి గ్రామంలో పిట్టల విజయ రమేష్ నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించినారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలుబీమాలపెద్దకాంతమ్మకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి జూన్20 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశిపురం గ్రామానికి చెందిన బీమాల పెద్దకాతమ్మ మే నెల 17న మృతి చెందారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పాలపాటి సురేష్ఈ విషయాన్నిపి ఎస్ ఆర్ ట్రస్ట్ కి తెలియజేయడంతో ట్రస్ట్ వారు. శనివారం మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సదాశివపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలపాటి సురేష్.ఉప సర్పంచ్ నాగలి పుల్లమ్మ. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బీమల కోటేశ్వరావు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుంపల సుధాకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులుదుంపల బాలస్వామి. ఎంగ్రాతి శ్రీను.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## బీరవల్లి భద్రారెడ్డి మృతి బాధాకరం సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూన్ 20 (మీడియా టుడే)-:**



బీరవల్లి భద్రారెడ్డి అకాల మృతి బాధాకరమని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన బీరవలి భద్రారెడ్డి శనివారం అకాల మృతి చెందడంతో ఆయన నివాసంలో మృతుడి పార్థివ దేహం పై పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలగొలుపుగా ఉండే వ్యక్తి మరణించడం ఎంతో బాధించిందని అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో వార్డు సభ్యులు దున్న లింగయ్య,నాయకులు యలక వెంకటరెడ్డి, కొప్పుల శేఖర్ రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, బీరవల్లి సురేందర్ రెడ్డి , షేక్ మౌలానా,బీరవల్లి తరుణ్ రెడ్డి, పాలకి రవి, వి ఎల్ ఎల్ గౌడ్,కుటుంబ సభ్యులు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**రాయికల్-మీడియా టుడే-జూన్ 20:**



రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం గుమ్ముల రాజన్న మృతి చెందారు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మూటపెల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఏదైనా ఆర్థిక సహాయం అవసరాలుంటే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూటపెల్లి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న హాలియా మున్సిపాలిటీ చైర్మన్

**హాలియా టౌన్- నల్లగొండ జిల్లా/ మీడియా టుడే**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా గూడు లేని పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేసే దిశగా హాలియా మున్సిపాలిటీలో వేగంగా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి శంకుస్థాపనలు నిర్వహించారు.ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందించే నాయకుడిగా పేరుగాంచిన చైర్మన్ చంద్రారెడ్డి గారు,నిజంగా ఇల్లు అవసరమైన పేదవారే ఈ పథకానికి అర్హులుగా గుర్తింపుపొందాలని, ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరగకూడదనే సంకల్పంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పేద ప్రజల కష్టాలను దగ్గరగా తెలుసుకుంటూ,వారి సొంత ఇంటి కల నెరవేరేలా నిరంతరం కృషి చేస్తున్నారు.చిరకాలంగా అద్దె ఇళ్లలో తాత్కాలిక గుడిసెల్లో జీవిస్తున్న కుటుంబాలకు సొంత ఇంటి నిర్మాణం ప్రారంభం కావడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రజలు చైర్మన్ గారి చొరవను, పేదల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సకల సౌకర్యాలతో సంస్కృతి

- విద్యా రంగంలో సంస్కృతి స్కూల్ సేవలు ప్రశంసనీయం!
- నాణ్యమైన విద్య అందిస్తున్న సంస్కృతి స్కూల్
- ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు మెరుగైన వాతావరణం.
- అన్ని నిబంధనలను పాటిస్తున్నామని యాజమాన్యం స్పష్టం
- విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత
- తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన
- నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 20 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంస్కృతి స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి గుర్తింపు పొందుతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉ , విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపారు.పాఠశాల నిర్వహణకు సంబంధించి అన్ని నిబంధనలను పాటిస్తున్నామని, సంబంధిత శాఖల మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రక్రియలు కొనసాగుతున్నాయని స్కూల్ ప్రతినిధులు వెల్లడించారు. పాఠశాలపై వస్తున్న కొన్ని ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, అవసరమైతే సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని యాజమాన్యం తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

## రేగొండ చిట్యాల చెల్పూర్ గ్రామాలలో నూతన బస్టాండ్

### ఏర్పాటు ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 20**

రేగొండ, చిట్యాల మండలాలు చెల్పూర్ గ్రామంలో నూతన బస్టాండ్ల ఏర్పాటు, అలాగే గణపురం, భూపాలపల్లి బస్టాండ్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సంబంధిత బస్టాండ్ స్థలాలు, ప్రస్తుత బస్టాండ్లను ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, భవిష్యత్ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆర్టీసీకి అదనపు ఆదాయం సమకూరే విధంగా అవసరమైన చోట కమర్షియల్ కాంప్లెక్స్ల నిర్మాణాన్ని కూడా ప్రణాళికలో చేర్చాలని ఎమ్మెల్యే సూచించారు. రేగొండ బస్టాండ్ నిర్మాణానికి రూ. 3.7 కోట్లు, చెల్పూర్ బస్టాండ్‌కు రూ. 5 కోట్లు, గణపురం బస్టాండ్ అభివృద్ధికి రూ. 1 కోటి,చిట్యాల బస్టాండ్ అభివృద్ధికి రూ. 30 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు.అదేవిదంగా భూపాలపల్లి బస్టాండ్ అభివృద్ధి అనగా కూడా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ప్రజా రవాణా రంగంలో సేవ దృక్పదం తో అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు,ఇంజనీరింగ్ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం సహించేది లేదు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా జూన్ 20, 2026 మీడియా టుడే**

ప్రజల నుంచి వచ్చే అన్ని రకాల రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూభారతి, సాదా బైనామా, ప్రజావాణి అర్జీలు, పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీ పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా భూభారతి, ప్రజావాణి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం 60 రోజుల గడువు నిర్దేశించిందని, ఈ గడువులోపే ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పౌర సేవల కింద జారీ చేసే కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల దరఖాస్తులను సత్వరమే పరిశీలించి అర్హులైన వారికి వెంటనే ఆమోదం తెలపాలని తహసీల్దార్లకు స్పష్టం చేశారు. దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితి ఏర్పడితే, సంబంధిత కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డి ఆర్ ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎర్నేని ఆధ్వర్యంలో కోదాడ లో అంబరాన్నంటిన మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు.

**కోదాడ, జూన్ 20 (మీడియా టుడే)-:**



కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాల ప్రగతి భాగ్య విధాత ఉత్తమ్ అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ శకుంతల థియేటర్ వద్ద రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించి మాట్లాడారు. నాడు దేశ సేవ లో ఖ్యాతి గాంచిన సైనికుడు ఉత్తమ్ నేడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి జీవితాన్ని ప్రజల కు త్యాగం చేస్తున్నారన్నారు. మంత్రి వర్గం లో కీలక శాఖలు చేపట్టి రాష్ట్రం లో అభివృద్ధి నీ పరుగులు పెట్టిస్తు ప్రభుత్వం లో కీలకంగా మారిన అగ్ర నేత ఉత్తమ్ అన్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి గా రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సాగు నీరు ఇబ్బందులు కలుగకుండా ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తున్న అపర భగీరదుడు ఉత్తమ్ అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి గా రాష్ట్రం లో ఏ ప్రభుత్వం చేపట్టని పథకం సన్న బియ్యం పథకం అమలు చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్న అన్న దాత ఉత్తమ్ అన్నారు. కోదాడ హుజూర్ నగర్ నియోజక వర్గాలు రెండు కళ్ల లా భావిస్తూ రెండు నియోజక వర్గాల్లో రోడ్లు, విద్యా, వైద్య, విద్యుత్,సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ సదుపాయాల కోసం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించిన అభివృద్ధి ప్రదాత అన్నారు. ప్రజలే కుటుంబంగా భావించి దంపతులు ఇద్దరు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజల గుండె ల్లో నిలిచారని కొనియాడారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లోనే కాదు సూర్య చంద్రులు ఉన్నంత వరకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల పేరు రాష్ట్ర మొత్తం ఉంటుందన్నారు. ఉన్నత విద్యలు అభ్యసించి నేడు రాష్ట్రాన్ని దేశం లో ఆదర్శం గా నిలుపుతున్న అపర మేధావి ఉత్తమ్ అన్నారు. దేశ విదేశాలు పర్యటించి రాష్ట్ర గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన అగ్ర నాయకుడు ఉత్తమ్ అన్నారు. భవంతుని ఆశీస్సులతో భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. కాగా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీగా నినాదాలు చేశారు. పట్టణం లో భారీ కట్ అవుట్ లు కట్టి ఉత్తమ్ జన్మ దినం పండుగ లా చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోనాయకులు అల్తాఫ్ హుస్సేన్ బండల్ కోటిరెడ్డి పాశం శీను తోట జ్యోతి నాగేంద్రమ్మ నేహా నాజ్ ఉప్పుగల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఫయాజ్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు మైలార్శెట్టి భాస్కర్ ఒంటి పులి శ్రీనివాస్ లైటింగ్ ప్రసాద్ కాజా వేమూరి సతీష్ చందు నాగేశ్వరరావు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు మాతంగి శైలజ కెజ్జమ్మ ఉన్నారు

## కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా “నీట్”ఎగ్జామ్

### నీట్ ఎగ్జామ్ సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాదు జూన్ 20 (మీడియా టుడే ప్రతినిధి)**

: ఈ నెల 21వ జరగనున్న నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని నాగారంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ప్రశ్న పత్రాలను తరలించే రూట్ మ్యాప్ ను సైతం స్వయంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అభ్యర్థులను లోనికి అనుమతించాలని, అభ్యర్థులతో పాటు సిబ్బంది కూడా ఏ ఒక్కరూ సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకూడదని అన్నారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రాల్లోని ఆయా గదుల వివరాలను తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి వసతితో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం లను నియమించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం అవకాశం లేకుండా నీట్ ప్రవేశ పరీక్షను పక్కాగా నిర్వహించాలని, సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.15 గంటల వరకు ఎంట్రన్స్ ఎగ్జామ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసిన కేటుగాళ్లు

**అన్నదాతల 'ధాన్యం' మాయంచేసిన నకిలీలు! - నకిలీ ట్రక్ చిట్టీలతో రూ.91 లక్షల ప్రజాధనం స్వాహా!**

**గోదాం చేరకుండానే 10 లారీల వడ్లు గుట్టుచప్పుడు కాకుండా విక్రయం...**

**ఐకేపీ, పీఏసీఎస్ కేటుగాళ్లు.. సిరిసిల్ల పోలీసుల చేతికి చిక్కిన ఆరుగురు నిందితులు అరెస్ట్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20** : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భారీ అక్రమాలకు పాల్పడి, నకిలీ ట్రక్ చిట్టీలను సృష్టించి సుమారు రూ.91 లక్షల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన అంతర్-జిల్లా ముఠాను సిరిసిల్ల పట్టణ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కుంభకోణంలో పాల్గొన్న ఆరుగురు నిందితులను సిరిసిల్ల టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.లి రూ.14.16 లక్షల నగదు స్వాధీనం -- రూ.46.21 లక్షల బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్..నిందితుల నుంచి పోలీసులు రూ.14.16 లక్షల (ఖచ్చితంగా రూ.14,16,800) నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి వివిధ బ్యాంక్ ఖాతాలలో ఉన్న రూ.46.21 లక్షల (ఖచ్చితంగా రూ.46,21,358) నిధులను ఫ్రీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని, నిధుల దుర్వినియోగంపై మరింత లోతుగా విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాంలో మేనేజర్‌గా పనిచేస్తున్న కరీంనగర్‌కు చెందిన ఉత్కృం విజయ్ (ఎ 1) అతనితో కలిసి పనిచేస్తున్న వేములవాడ రూరల్ అర్చనపల్లి గ్రామానికి చెందిన వాసాల గణేష్ (ఎ 5) ప్రధాన సూత్రధారులుగా మారారు. వీరు ఐకేపీ కేంద్రాల నుండి ధాన్యం వచ్చినట్లు అక్రమంగా నకిలీ ట్రక్ చీటీలను తయారు చేశారు. ఈ మోసంలో భాగంగా రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్-చార్జ్ గడ్డం స్వామి (ఎ3) రెండు లారీలకు నకిలీ ట్రక్ చీటీలు జారీ చేయగా, వాటిని ఉత్కృం విజయ్ సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అనంతరం ఆ నిధులను నిందితులు తమలో తాము పంచుకున్నారు.అదేవిధంగా, డి.ఎం.ఓ , కార్యాలయంలో మండల స్థాయి కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్ (ఎ2) బద్దెనపల్లి పీఏసీఎస్ (ప్యాక్స్) కేంద్రం ఇన్-చార్జ్ గాజుల నవీన్ (ఎ 6)తో కలిసి ఒక లారీ ధాన్యానికి నకిలీ ట్రక్ చీటీని సృష్టించారు. దానిని ఉత్కృం విజయ్‌కు అందించగా, అతను సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. దీనికి రాజశేఖర్ ఆమోదం తెలిపాడు. ఆ తర్వాత విడుదలైన నిధులను ఈ ముగ్గురు పంచుకున్నారు.లి గోదాముకు రాకుండానే మాయమైన 10 లారీల ధాన్యం..ఇంకా పెద్ద ఎత్తున జరిగిన మరో మోసంలో... వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి అపారెల్ పార్క్ గోదాంకు వచ్చిన 10 లారీల ధాన్యానికి సంబంధించిన నిల్వలను గోదాంలో దించకుండానే, ఆన్‌లైన్‌లో మాత్రం దించినట్లు రికార్డుల్లో తప్పుగా నమోదు చేశారు. అనంతరం ఆ ధాన్యాన్ని గోదాంలో దించకుండా నేరుగా వేములవాడకు చెందిన చేపూరి మధుకర్ (ఎ 4)కు అప్పగించారు. మధుకర్ ఆ ధాన్యమును సిద్దిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ చిటుకుల శ్రీకాంత్ (ఎ 7) ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి, ఆ విధంగా వచ్చిన భారీ మొత్తాన్ని నిందితులంతా పరస్పరం పంచుకున్నారు. పై మోసాలను మరియు అక్రమాలను గుర్తించిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహ గారు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ నాగేంద్రచారి గారి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ టీమ్‌ను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు. పోలీసులు ఈ కేసులో నిందితుల నుంచి రికవరీ చేసిన నగదు మరియు బ్యాంక్ నిధుల వివరాలను ఈ క్రింది విధంగా వెల్లడించారు: ఎ 1. ఉత్కృం విజయ్ తండ్రి: రాజమల్లయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: గౌడ, నివాసం: విద్యానగర్, కరీంనగర్ టౌన్. (పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాం మేనేజర్).రికవరీ: ఇతని వద్ద నుండి రూ.2,85,400 నగదు స్వాధీనం, ఇతని ఖాతాలోని రూ.37,65,358 ఫ్రీజ్ చేయబడింది. ఎ 2. కమ్మరి రాజశేఖర్ తండ్రి: నర్సయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: మండల స్థాయి కో-ఆర్డినేటర్ ( డీ ఎం ఓ కార్యాలయం) కులం: మాల, నివాసం: బీ వై నగర్, సిరిసిల్ల టౌన్.రికవరీ: ఇతని వద్ద నుండి రూ.1,50,000 నగదు స్వాధీనం.ఎ 3. గడ్డం స్వామి (రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్-చార్జ్) ఎ4. చేపూరి మధుకర్ ఏ మధుకర్ తండ్రి: ప్రసాద్, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: మల్లికార్జున రైస్ మిల్ ఓనర్, కులం: వైశ్య, నివాసం: సాయినగర్, వేములవాడ టౌన్.రికవరీ ఇతని వద్ద నుండి రూ.9,81,400 నగదు స్వాధీనం, ఇతని ఖాతాలోని రూ.4,68,555 ఫ్రీజ్ చేయబడిందిఎ5. వాసాల గణేష్ తండ్రి: గంగయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: సూపర్‌వైజర్ ( గోదాం, అపారెల్ పార్క్, పెద్దూర్, సిరిసిల్ల), నివాసం: అర్చనపల్లి గ్రామం, వేములవాడ రూరల్. రికవరీ ఇతని ఖాతాలోని రూ.8,67,711 ఫ్రీజ్ చేయబడింది. ఎ6. గాజుల నవీన్ తండ్రి: లక్ష్మణ్, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: పీఏసీఎస్ ఇన్-చార్జ్, నివాసం: పద్మనగర్, బద్దెనపల్లి గ్రామం, తంగళ్లపల్లి మండలం. ఎ7. చిటుకుల శ్రీకాంత్ తండ్రి: భూమయ్య, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: వైశ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: మోహినిపుర స్ట్రీట్, సిద్దిపేట టౌన్. (కమిషన్ ఏజెంట్) ప్రస్తుతం నిందితులు ఎ1 ఉత్కం విజయ్, ఎ2 కమ్మరి రాజశేఖర్, ఎ4 చేపూరి మధుకర్, ఎ5 వాసాల గణేష్, ఎ6 గాజుల నవీన్‌లను పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ పత్రాలు సృష్టించి, ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు

## జిల్లా కోర్టు సముదాయంలో ఘనంగా నేషనల్ లోక్ అదాలత్ నిర్వహణ

**త్వరిత న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలకం -- జిల్లా జడ్జ్ నాగరాజు, ఎస్పీ స్నేహా మెహ్రా**

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 20 :-** వికారాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సముదాయంలో శనివారం నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపల్ & సెషన్ జడ్జ్ శ్రీ ఎం. నాగరాజు గారు ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా, ఐపీఎస్ గారు గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ & సెషన్ జడ్జ్ శ్రీ ఎం. నాగరాజు గారు మాట్లాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే లోక్ అదాలత్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కోర్టులలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చిన్న చిన్న వివాదాలను చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం వల్ల ఇరు వర్గాలకు సమయం, ధనం ఆదా కావడంతో పాటు సామాజిక సంబంధాలు కూడా మెరుగుపడతాయని వివరించారు.లోక్ అదాలత్‌ల విజయవంత నిర్వహణలో జిల్లా పోలీస్ శాఖ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ఇతర శాఖల సమన్వయం ఎంతో కీలకమని జడ్జ్ గారు అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లతో పాటు ప్రస్తుత లోక్ అదాలత్‌ను కూడా విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ చురుకుగా వ్యవహరించడం అభినందనీయమని పేర్కొంటూ జిల్లా పోలీస్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ న్యాయవ్యవస్థకు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వేదికలు ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని, ముఖ్యంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, రోడ్డు ప్రమాద భీమా క్లెయిమ్ కేసులు, కుటుంబ మరియు సివిల్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించ కోవడానికి ఇది మంచి అవకాశమని చెప్పారు.ప్రజలు కోర్టు ప్రక్రియలతో ఎక్కువ కాలం ఇబ్బంది పడకుండా, పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసులు పరిష్కారం కావడం వల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు పోలీస్ స్టేషన్లలో నమోదైన కొన్ని కేసులను కూడా సామరస్యపూర్వకంగా ముగించే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు లోక్ అదాలత్ విజయవంతం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథుల సమక్షంలో లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో రాజీ కుదుర్చుకున్న పలు కేసులకు సంబంధించిన తీర్పు కాపీలను సంబంధిత ఇరు వర్గాల వారికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కేసులు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






## మోదీ పరిపాలన స్వర్ణయుగం లాంటిది

**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్**




**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో గల ఏఎన్నార్ గార్డెన్లో భారత ప్రధాని నరేంద్రమోదీ 12 సంవత్సరాల పరిపాలన స్వప్న యుగం లాంటిదని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ అన్నారు. శనివారం ఆలేరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజేవైఎం ఆధ్వర్యంలో నమో జెన్ జీ యువ కాంక్లేవ్ అనే కార్యక్రమం పేరుతో కన్వీనర్ దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ గత 12 ఏళ్లలో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పేరుతో కరోనా సమయంలో 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ,కిసాన్ క్రెడిట్ కార్డ్ పేరుతో 7.71 కోట్ల మంది రైతులకు సుమారు పది లక్షల కోట్లు రుణాలు ఇచ్చారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పేరిట 60 కోట్ల మందికి బీమా కార్డులు ఇచ్చారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల మందికి పక్కా ఇల్లు నిర్మించారు.స్వనిది యోజన పేరుతో 74 లక్షల మందికి పైగా వీధి వ్యాపారులతో రుణాలు అందజేశారు.ఉజ్వల యోజన పథకం ద్వారా 11 కోట్ల మహిళలకు ఉచిత ఎల్పిజి కనేక్షన్ ను అందించారు.16 కోట్ల మందికి మంచి నీటి కనెక్షన్లను ఇవ్వడం జరిగింది.ఈ విధంగా దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు దేశాన్ని పరిపాలన చేసి దేశాన్ని చినాభిన్నం చేసిందని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశంలోని అన్ని వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు.జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 12 ఏళ్ల పరిపాలనా కాలంలో మచ్చలేని పాలన అందిస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నాడు. కన్వీనర్ దయ్యాల కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి యువత నరేంద్ర మోడీ పరిపాలన విధానాన్ని ఈ దేశంలో కోరుకుంటున్నారు.దేశంలో ఏ ఎన్నికలు జరిగినా యువత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ముందుండి గెలిపిస్తున్నారు. ప్రతిపక్షాలు మాత్రం ఈవీఎంలో ఓటు చోరీ జరిగిందని అంటున్నాయి. కానీ అదే హిమాచల్ ప్రదేశ్ లో శనివారం రోజు వెలువడిన కార్పొరేషన్ ఫలితాలలో బ్యాలెట్ ద్వారా ఓటు వేసి గెలిపించారు.మోడీ చేస్తున్న అభివృద్ధి దేశంలో ఉన్న ప్రతిపక్షాలకు కనిపించడం లేదని అన్నారు.సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ , నమో జన్ జి యువ కాంక్లేవ్ జిల్లా కన్వీనర్ దయ్యాల కుమార్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కదూరి అచయ్య చందా,మేందర్ గుప్తా,కొంపుల యాదరెడ్డి,కమిటీకారి కిరీష్ణ, చేరిగా శ్రీను,నర్సిమారెడ్డి, ఐడియా శ్రీను,ఎలగాల వెంకటేష్, వాడెమన్ నరేందర్,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు హరిశ్వరరెడ్డి, నాగదీప్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి, కత్తుల శంకర్,శాంతి రెడ్డి,మేకల పాండు, ప్రవీణ్,ఉద్యయ్,నగేష్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక.. ఆరోగ్యవంతమైన జీవితానికి యోగానే మార్గం: జిల్లాల తిరుమల రెడ్డి**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూన్ 20):** యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే గొప్ప జీవన విధానమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కీసర మండలంలోని చీర్యాల పరిధిలో గల స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పూజ్యపాద శ్రీ బ్రహ్మ స్వరూప్ స్వామీజీ, శ్రీ హరిదేవ చరణ్ స్వామీజీల ఆశీస్సులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కిషోర్, సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని స్వామీజీలు దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వేదమంత్రాల నడుమ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. సూర్య నమస్కారాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, వజ్రాసనం తదితర యోగాసనాలను క్రమశిక్షణతో ప్రదర్శిస్తూ యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. విద్యార్థుల ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లాల తిరుమల రెడ్డి మాట్లాడుతూ,.. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా ఉత్తమ సాధనమని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా యోగా పట్ల ఆదరణ పెరుగుతుండటం భారతీయ సంస్కృతికి లభించిన గౌరవమని పేర్కొన్నారు. పూజ్యపాద శ్రీ బ్రహ్మ స్వరూప్ స్వామీజీ మాట్లాడుతూ,... యోగా మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు చేసుకోవడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. శ్రీ హరిదేవ చరణ్ స్వామీజీ మాట్లాడుతూ,.. యోగా ద్వారా శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కిషోర్ మాట్లాడుతూ,.. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం విద్యతో పాటు యోగా, ధ్యానానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ, యోగా పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో తరచూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆరోగ్య చైతన్యాన్ని, ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతూ విజయవంతంగా ముగిసింది.

## పాలవరం డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతి

**అనంతగిరి జూన్ 20 మీడియా టుడే -:** అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామ ప్రధాన రహదారి వెంబడి డ్రైనేజీ సౌకర్యం లేక వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపై నిలిచిపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నూతన డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేసి డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## ముందస్తు యోగా దినోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 20:** రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తాడాసనం, వజ్రాసనం, వృక్షాసనం, త్రికోణాసనం తదితర యోగా ఆసనాలతో పాటు పలు రకాల శారీరక వ్యాయామాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సువిద్య పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు

**అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు...**

**యోగా చేయడం వలన అనారోగ్య సమస్యలు రావు..**

**శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది..**

**ప్రతి ఒక్కరూ కచ్చితంగా యోగా చేయాలి..**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 20** ఈనెల 21వ తేదీనఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాజగిత్యాల పట్టణం లోని సువిద్య స్మార్ట్ స్కూల్ లో పాఠశాల యజమాన్యం విద్యార్థులు మరియు పోషకుల చేత యోగా చేయించారు... ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయటం ద్వారా శారీరక, ఆరోగ్య ,జ్ఞాపక శక్తి పెరుగుతుందని యోగా చేయటం ద్వారా మానసిక స్థితి మెరుగుపడి కండరాలు దృఢపడటం మనిషి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటమే కాకుండా ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు యోగా చేయడం వలన ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదు అంతేకాకుండా ఆయువు ప్రమాణాలను పెంచుకోవచ్చు.. ప్రతిరోజు మనం ఎన్నో ఒత్తిడిలను శారీరకంగా మరియు మానసికంగా ఎదుర్కొంటున్నాం. యోగా చేయడం వలన వాటిని ఉపశమనం లభిస్తుంది కావున ప్రతి ఒక్కరూ యోగా చేయాలి.. మరియు భారత ప్రధాని కూడా యోగా ద్వారా మేధా సంపత్తి పెరుగుదలతో పాటు ఆయుష్షు పెరిగిందని ప్రపంచానికి చాటి చెప్పి ప్రపంచ దేశాల ఆదినేతలకు యోగ విశిష్టత తెలిపి యోగా కు ప్రపంచ ఖ్యాతి తీసుకువచ్చి ప్రపంచ వ్యాప్తంగా యోగా డే నిర్వహించేవిదంగా చూశారు.

## శంషాబాద్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 20**



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎయిర్పోర్టులోని +వీ= వరలక్ష్మి ఫౌండే షన్ కార్యలయఆవరణలో మోర్ద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చీ.చీ.శ్రీనివాస్ మమాట్లాడుతూ భారత్లో పుట్టినయో గ ప్రపంచ మంత వ్యాపించి ఒక దేశానికే కాకుండ ప్రపంచ ప్ర జలంత శాంతి ఆరోగ్యంగా ఉండాలన్నదే యోగా మార్గం అన్నారు. యోగా అ నే పదం సంస్కృతం నుండి పుట్టింది. అప్పట్లో దీనిని 'యుజ్ అనేవారు ఇది కాలక్రమేణ యోగాగా మారింది. దీని అర్థం ఏకం చేయడం లేదా ఒకే దగ్గరం చేర్చడం అంటే మనసు, శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాదనం. పరుగులు పెట్టకుండ బరువులు ఎత్తకుండ చేసే వ్యాయామం యోగా జీవన శైలిలో బా గం చేసినట్లయితే ఆరోగ్యం పెంపొందించే ఖర్చులేని వైద్యం మందు ప్రపంచాన్ని ఏకం చేయాలి బారత్లో పాటు పలు పాశ్చా వారిత దేశాలు ప్రజలు పని వత్తిడితో సతమత మవుతున్న కి యోగా థెరపీ, రెమిడి, మెడిసిన్లాగా పనిచేస్తుంది. పలు సమ స్యలు పరిష్కరిస్తుంజం మన ప్రపంచ వ్యాప్తంగా 2రా దేశాలు ప్రపంచ యోగా డేగా గుర్తించి ఆచరిస్తున్నాయి. ఈ యోగాడను ఇలాగే కొనసాగిస్తు దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలలో విద్యా లకు పాఠ్యాంశంగా చేరిస్తే విద్యార్ది దశ నుండే యోగా పార లకు నేర్పిస్తే మరి పలితాలు ఆశించవచ్చునన్నారు.ఈ కార్యక్ర మంలో యోగా గురువు ఎవాల్యుయేటర్ అరుణ వుత్త లూరి యోగ, ఆసనాలు, ప్రాణయమం ధ్యానం యోగా విద్యార్థులకు నేర్పించారు బై టు అరుణపుత్తలూరి టీచర్ బైట్ శ్రీనివాస్. ఫౌండేషన్ సభ్యుడు

## లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 20 :**



ఆర్మూర్ పట్టణ పరిధిలోని కోర్టు ప్రాంగణంలో మెగా జాతీయ లోక్ అదాలత్ లో శనివారం మండల్ లీగల్ సర్వీస్ సెల్ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ని బాధితులు పలు కేసులను సత్వర పరిష్కారం పై సంప్రదించిన వారిని పిలిపించి వారి యొక్క కేసులను పరిష్కరించారు. శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగినా జాతీయ లోక్ అదాలత్ ను బాధితులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ జడ్జీలు సరళ రాణి, ఆర్మూర్ న్యాయవాదులు డివిజన్ పరిధిలోని బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి

**డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన ముప్పు శ్రీనివాసరెడ్డి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:** ఘట్కేసర్ సర్కిల్ జూన్ 20 నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, చండీశ్వర్ నగర్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం కోసం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాలనీవాసులు ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతాలలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డ్ సభ్యులు చీర శేఖర్, చండీశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆశిష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 3909 కేసులు పరిష్కారం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ**





**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 20 :** శనివారం రోజున జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 3,909 కేసుల ను పరిష్కరించడంతో పాటు రూ.2,27,71,225/- లను నష్ట పరిహారం మరియు జరిమానాల రూపంలో చెల్లించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ తెలిపారు..కేసుల వివరాలు వెల్లడించిన ప్రధాన న్యాయమూర్తి మోటార్ వాహన ప్రమాద కేసులు:15 సివిల్ తగాదాలు : 10 క్రిమినల్ కేసులు: 246 సైబర్ క్రైమ్ కేసులు: 61 ఎక్సైజ్ కేసులు: 09 చెక్ బౌన్స్ కేసులు : 04 కుటుంబ తగాదాలు : 08 బ్యాంకు కేసులు : 86 బీఎస్ఎన్ఎల్ : 23 డ్రంక్ అండ్ డ్రైవ్ : 1028 ట్రాఫిక్ చలాన్ కేసులు: 2419 మొత్తం 3909 కేసులు పరిష్కారం చేయనైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, అదనపు ఎస్పీ. డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల - కమ్ - ఎఫ్ ఎసి: కార్యదర్శి డీ ఎల్ ఏస్ ఏ, పి.లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ ఇతర న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## డిజిటల్ లిటరసీ, ఏఐ నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు.

**డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్స్ శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ.**

**ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో నాణ్యమైన విద్య**

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**కోదాడ, జూన్ 20 (మీడియా టుడే)-:** డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ నైపుణ్యంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఈఎంసీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 9,10 వ తరగతి తరగతి విద్యార్థుల కోసం ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏఐ కోర్సు సిలబస్ పుస్తకాలతో కంప్యూటర్ ఆపరేటింగ్, చాట్ జిపిటి, ఏఐ స్కిల్స్ అప్లికేషన్, డిజైన్ థింకింగ్, మేకింగ్ ఆఫ్ కోడింగ్, పెయింటింగ్, విషయాలను విద్యార్థులు నేర్చుకోవడం వలన సబ్జెక్టు విషయాలకు అన్వయించుకుని, సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా కంప్యూటర్ విభాగంనకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులతో పరిశీలించి, ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టినారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినారు. పాఠశాలలో జరుగుతున్న నూతన అడ్మిషన్ల డెస్క్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సంతోష్ కిరణ్ , ఎం ఈ ఓ సలీం షరీఫ్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ, డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణ మాస్టర్స్ ధీరజ్, రవితేజ, నాని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా




రాయికల్-మీడియా టుడే-జూన్ 20:
సిఎం సహాయ నిధి పథకంతో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో శనివారం పట్టణ మండలానికి చెందిన 40మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 లక్షల 60 వేల రూపాయల విలువగల చెక్కులను...17మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులతో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. మైతాపూర్ గ్రామంలో బొమ్మెన నాగరాణి నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, కౌన్సిలర్ గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, నాయకులు రవీందర్ రావు ద, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్‌నగర్, జూన్20(మీడియా టుడే):-
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రివర్యులు మహ్మద్ అజారుద్దీన్ మహబూబ్ నగర్ నగరం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, , నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

**ఇల్లంతకుంట తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల స్వర్ణ కారుల సంఘం**

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే జూన్ , 20




ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం రోజు మండల రెవెన్యూ శాఖ అధికారి తహసిల్దార్ రాచకట్ల సురేష్ కుమార్ కు ఇల్లంతకుంట మండల స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు వెగ్గళం రాధకిషన్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్, ఆధ్వర్యంలో స్వర్ణ కార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత మా బతుకులు బాగుపడతాయని అనుకున్నాము కానీ నానాటికి మా బ్రతుకు దిగజారిపోతున్నాయని కార్పొరేట్ వారు పెద్దయెత్తున పెట్టు బడులు పెడుతూ జ్యువెలరీ షాపులు పెడుతూ మోసపూరిత ఆర్భాటాల ప్రకటనలు దెబ్బతీస్తున్నారు .అని మా వినతులు మన్నించి స్వర్ణ కారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని మండల స్వర్ణ కారుల అధ్యక్షులు అన్నారు... మా వినతులు ఒకటి స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నిర్మించాలి...రెండవది జి.ఓ 272ను రద్దు చేసి పటిష్ఠంగా అమలు పరిచి దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలని... మూడవది ప్రభుత్వం 50సంవత్సరాల దాటిన స్వర్ణ కారుల వారికి గీత నేత కార్మికులకు ఇస్తున్న విధంగా మాకు కూడా 5.000వేల రూపాయలు పింఛన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం మంజూరు చెయ్యాలని కోరడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణ కారుల సభ్యులు.. మారుపక అనిల్ కుమార్,అనుపురం చిరంజీవి, చిలుముల రమేష్, కట్ల రవీంద్ర చారి,వెగ్గళం శ్రీను, వెగ్గళ విజయ్, పరిపూర్ణ చారి, పాల్గొన్నారు

## దోంగాం గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సీరం సుష్మా రెడ్డి.



భైంసా జూన్ 20 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:
గ్రామ పంచాయతీ అభివృద్ధి, పరిపాలన తో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కలిసి అధికారిక శనివారం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం మరియు ఇతర ప్రజా సమస్యలపై సభ్యులతో చర్చించి తగిన సూచనలు చేశారు.పంచాయతీ కార్యదర్శి విజయ్ తో పాటు గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ గ్రామ రహదారుల నిర్మాణం మరియు మరమ్మతులు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల ఏర్పాటు తాగునీటి సరఫరా విద్యుత్ దీపాల ఏర్పాటు నిర్వహణపారిశుధ్య కార్యక్రమాలు చెత్త సేకరణ మొక్కల నాటకం మరియు పచ్చదనం పెంపు(గ్రామ శ్మశానవాటిక, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధిచెరువులు, కుంటల పునరుద్ధరణపాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రజా ఆరోగ్య పరిశుభ్రత కార్యక్రమాలు పై బాడీ మీటింగ్ నిర్వహించనము అని వారు అన్నారు.

## దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జెండర్ రిసోర్స్ సెంటర్ సీ ఎం టిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రి ధనసరి సీతక్క



మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:
దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జెండర్ రిసోర్స్ సెంటర్ సీఎం టిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం రోజు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వారు మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి మహిళలకు ఉపాధి అవకాశాలు మహిళా శక్తిగా కుట్టుమిషన్ల పలు ఉపాధి అవకాశాలు పొందుపరిచేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కలెక్టర్ అగ్రాగ్ అగర్వాల్, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి నాగిరెడ్డి,మహిళా సమైక్య అధికారులు,తదితరులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కతో డిండి చింతపల్లి తెలంగాణ అమరవీరుల స్తూపం కరపత్రం ఆవిష్కరణ

మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఓ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా జూన్ 21 వల్ల డిండి చింతపల్లి తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ,ర్యాలీ బహిరంగ సభ జయప్రదం చేయాలని కరపత్రాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర జాన్సన్ ఆవిష్కరింప చేయడం జరిగింది.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

రాయికల్-మీడియా టుడే-జూన్ 20:



రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం బూత్ లెవల్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, నాగార్జున, నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్, ఆర్ఐ దేవదాస్, ముత్యం రెడ్డి, బిఎల్ఒ సూపర్వైజర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందిస్తున్న సంస్కృతి స్కూల్

**ఆధునిక సౌకర్యాలు, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత**




వికారాబాద్ మీడియా టుడే జూన్ 20:-
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న విద్యాసంస్థగా నవాబుపేట మండల కేంద్రంలోని సంస్కృతి స్కూల్ మంచి గుర్తింపు పొందుతోందని తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుతో పాటు వారి సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్కూల్‌లో ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వివిధ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకునే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించింది.పాఠశాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను పాటిస్తూ విద్యాసంస్థను నిర్వహిస్తున్నామని యాజమాన్యం స్పష్టం చేసింది. సంబంధిత శాఖల మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలను కొనసాగిస్తున్నామని, విద్యార్థుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంది.ఇటీవల పాఠశాలపై వస్తున్న కొన్ని ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, అవి నిరాధారమైనవని యాజమాన్యం తెలిపింది. అవసరమైతే సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది. పాఠశాల కార్యకలాపాలన్నీ పారదర్శకంగా కొనసాగుతున్నాయని, నిబంధనల మేరకే వ్యవహరిస్తున్నామని పేర్కొంది.విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని యాజమాన్యం వివరించింది. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానం, సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన విధానం పట్ల తల్లిదండ్రులు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపింది.భవిష్యత్తులో కూడా మరింత నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సంస్కృతి స్కూల్ యాజమాన్యం వెల్లడించింది.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ , జూన్ 20(మీడియా టుడే)-:



కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ మాజీ సభ్యురాలు ఒంటిపాక జానకి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవుల సమక్షంలో పెద్ద ఎత్తున శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం పాస్టర్ యేసయ్య మాట్లాడుతు వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి కోదాడ,హుజూర్నగర్ రెండు యోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న తమ అభిమాన నాయకుడని కొనియాడారు తను యవ్వన దశలో దేశ సేవలో సైనికుడిగా నేడు ప్రజాసేవలో అలుపెరగని మహా నాయకుడుగా ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో నిలిచి ఏడు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింతకాలం వారు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ యేసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ మాజీ క్రిస్టియన్ మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలు వంటిపాక జానకి యేసయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంపాటి పుల్లయ్య గుండెపంగు రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంబాబు పాస్టర్లు రాజేష్ ప్రభుదాస్ సుధారాణి సైమన్ దీప్తి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైంది

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, జూన్ 20(మీడియా టుడ
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ గద్దెనెక్కి మూడు సంవత్సరాలు కావస్తున్నా ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని, పైగా పాత పథకాలకు మంగళం పాడుతూ ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తన పథకాల్లో నడిపించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం ద్వారా చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు నిరంతరం గత కేసీఆర్ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్..**

ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అద్భుత పాలనను గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో తెలంగాణ దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం ద్వారా కాంగ్రెస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే దౌర్భాగ్య ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "రైతుబంధు పథకం ద్వారా రాష్ట్రంలోని 72 లక్షల మంది రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా పెట్టుబడి సాయం అందించాం. రైతు బీమా పథకం ద్వారా వేలాది రైతు కుటుంబాలకు ఆపదలో భరోసా కల్పించాం. దేశంలోనే అత్యధికంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం" అని ఆయన గర్వంగా ప్రకటించారు.కానీ, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలులో స్పష్టత లేకుండా వ్యవహరిస్తూ రైతాంగాన్ని తీవ్ర అయోమయానికి గురిచేస్తోందని విమర్శించారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక వందల నిబంధనలు, ఆంక్షలు పెట్టి రైతులను దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు అస్సలు పొంతన లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.ఇటీవల ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించిన ఆరుట్ల మోడల్ స్కూల్ అంశంపై మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. "ఆరుట్ల మోడల్ స్కూల్‌ను నిర్మించింది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వమే. గత ప్రభుత్వం నిర్మించిన స్కూల్ బిల్డింగ్‌కు కేవలం సున్నాలు, కొత్త రంగులు వేసి.. దాన్ని తామే కట్టించినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం, సిగ్గుచేటు. సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది అన్నట్లుగా కాంగ్రెస్ తీరు ఉంది" అని దుయ్యబట్టారు.స్థానిక నియోజకవర్గ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే ఈ నియోజకవర్గానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి విచ్చేశారు. సీఎం రాకతో ఇబ్రహీంపట్నానికి ఎన్ని వందల కోట్ల నిధులు వచ్చాయో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యే నియోజకవర్గం కోసం అసలు ఎన్ని నిధులు అడిగారో, ఏం సాధించారో నిరూపించే దమ్ముందా?" అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలోనే అతిపెద్ద గ్రామమైన ఆరుట్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సర్పంచ్ వినతిపత్రం ఇస్తే, దానిని పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రయోజనాల కంటే తన మంత్రి పదవి వ్యామోహమే ఎక్కువైందని, అందుకే గ్రామాల్లో పక్షపాత రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని గాలికొదిలేశారని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పాలనలో యాసంగి, వానాకాలం పంటల ఉత్పత్తిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించామని, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు అందించామని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. కానీ నేడు కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రతిపక్షాలపై పడి ఏడవడం మానుకొని, ఇప్పటికైనా బూటకపు ప్రచారాలు ఆపి పాలనపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం, నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి పోరాటాలు కొనసాగిస్తుందని మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, మొద్దు అంజిరెడ్డి, అల్గోల వెంకటరెడ్డి, మడుపు వేణు గోపాల్, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, మాజీ ఎంపిపి క్రుపేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుకల బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఇంటిగ్రేటెడ్ షాప్ ల టెండర్ల లో మున్సిపల్ అధికారులు అధికార పార్టీకి దాసోహం

**బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 20)
గద్వాల పట్టణంలోని వెజ్ నాన్ వెజ్ మున్సిపల్ షాపులో వేలం పాటలో మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో గండి కొట్టడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు ఆరోపించారు అధికార పార్టీ కనుసన్నల్లో పని చేసి చిన్న పెద్ద స్థాయి వ్యాపారస్థులకు షాపులు దక్కకుండా అధికారులు చాకచక్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ టెండర్ నోటిఫికేషన్ నుంచి టెండర్ వేలం వరకు ప్రతి అడుగులో అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే నడిపించారు అని తీవ్రంగా మండిపడ్డారు.నిన్న సాయంత్రం వేసిన లిస్ట్ లో నాట్ ఎలిజిబుల్ ఉన్న వ్యక్తుల ను ఉదయం మార్చిన లిస్ట్ వేస్తూ వారిని ఎలిజిబుల్ లిస్ట్ లో పెట్టడం లో అంతర్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు డిమాండ్ చేశారు 44 నంబర్ షాప్ లో హైడ్రామా చేసి టెండర్ దారులను తికమక పెట్టి ఇబ్బందులకు గురిచేశారనారు 117 టెండర్ ఫారాలు దరఖాస్తు చేసుకుంటే దాంట్లో 50% ధరఖాస్తులను అంటే 56 ఫారాలు సరైన పత్రాలు ఇవ్వలేదని రిజెక్ట్ చేయడం అధికారుల ఆక్రమానికి నిదర్శనం అని ఆరోపించారుఅధికారులు చేసిన తప్పుల వలన దాదాపు 30 నుండి40 లక్షల దాకా వచ్చే మున్సిపల్ ఆదాయాన్ని హాంఫట్ చేసేశారు ఇలాంటి అధికారులను చూసి గద్వాల ప్రజలు చీదరించు కుంటున్నారని వాపోయారు ఇలా ఒక్కరు నాయకులు అధికారులు ఉన్నంతవరకు గద్వాల అభివృద్ధి శూన్యం అంటూ మండిపడ్డారుఈ ఈరోజు నిర్వహించిన టెండర్ పై జిల్లా కలెక్టర్ విచారణ చేసి ఇలాంటి అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ లు పులిపాటి వెంకటేష్ ,జగదీశ్ మోహన్ యాదవ్ నర్సింహా గువ్వల గోపాల తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తారి కిరణ్ కమ్మరి రాము పాల్గొన్నారు

# జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**గతంలో కంటే భిన్నంగా ఈ సీజన్లో సుమారు 1,00000 మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. కలెక్టర్**



మెదక్ జిల్లా జిల్లా మీడియా టుడే జూన్ 20
4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటివరకుకొనుగోలు 892.62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు. లిత సంవత్సరం రబీ సీజన్తో సంవత్సరంలో 86,130 మంది రైతులకు ప్రయోజనం 528 కేంద్రాల్లో కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది ముగింపు దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు గత కంటే వేగంగా రైతులకు చెల్లింపులు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రబి సీజన్ కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 01 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారుమెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, గతంలో కంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు ముగింపు దశలో ఉన్నాయని జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2024–25సీజన్లో 3,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు వేగంగా చెల్లింపులు జరిగాయని తెలిపారు.. 2026 –2027 సంవత్సరం రబీ సీజన్లో 20-6-2026 వ తేదీ నాటికి జిల్లాలో 4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 892.62 కోట్ల రూపాయలు 86,130 రైతులకు మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు గత సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్లో(01) లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు.ధాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నాయని రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఘనంగా మందమర్రి ఎంపీడీవో కూతురు వివాహ కార్యక్రమం.

మందమర్రి రూరల్, జూన్ 20, మీడియా టుడే.
మందమర్రి మండలం ఎంపీడీవో రాజేశ్వర్ కూతురు స్నిగ్ధ వివాహం మంచిర్యాల పద్మనాయక గార్డెన్ లో ఘనంగా జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంది రామచందర్, సర్పంచులు పెంచాల మధు, సెగ్గం వెంకటేష్, పున్నం, వెంకటేష్,శ్రీనివాస్ బచ్చలి రాములు, రామ టెంకి తిరుపతి, పెంచాల రాజలింగు తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

**ప్రైవేట్ పాఠశాలల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా రవాణా అధికారికి - పి డి ఎస్ యు టీఎన్ఎస్ఎఫ్ యూఎస్ ఎఫ్ఐ వినతి పత్రం"**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 20)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న స్కూల్ బస్సులు,వ్యాన్లు ఇతర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి (ఖూా)కి ాణూఖ, ఎచీూఖీ, ఖూఖీ× నాయకులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భద్రత విషయంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిన వాహనాలలో విద్యార్థులను తలుస్తున్నారని ఆరోపించారు పర్మిట్, బీమా (×అంబతీుఅఎవ), ాఖజ సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారు. ప్రైవేట్ (వైట్ బోర్డ్) కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలను అక్రమంగా స్కూల్ వాహనాలుగా వినియోగిస్తున్నారు.వాహనాల సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకొని తరలించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనారుచాలా వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ డోర్, స్పీడ్ గవర్నర్ వంటి భద్రతా పరికరాలు లేవన్నారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మహిళా అటెండర్, సహాయక సిబ్బంది లేకుండానే చిన్నారులను తరలిస్తున్నారు.కొంతమంది డ్రైవర్లకు తగిన అనుభవం, చెల్లుబాటు అయ్యే లైసెన్స్, బ్యాడ్జ్ లేకపోయినా వాహనాలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయనారు చాలా ప్రైవేట్ స్కూల్ వాహనాల్లో ఞూా ట్రాకింగ్ వ్యవస్థ, జజుఎ కెమెరాలు లేకపోవడం వల్ల విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందనారు ఈ వాహనాలపై తప్పనిసరిగా ఉండాల్సిన "ాజనూూా దీఖూ" బోర్డులు, అత్యవసర ఫోన్ నంబర్లు, భద్రతా సూచనలు సరిగా ప్రదర్శించడం లేదనారు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అన్ని స్కూల్ వాహనాలకు తప్పనిసరిగా ప్రత్యేక ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించి విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ాణూఖ జిల్లా అధ్యక్షులు హాలింపాష, ఎచీూఖీ నాయకులు సుభాన్, ఖూఖీ× నాయకులు రంగస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో 'సురక్ష మిత్ర' కార్యక్రమానికి శ్రీకారం

**మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రజల భాగస్వామ్యమే కీలకం : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 20:-**

మహిళలు, చిన్నారులు మరియు బలహీన వర్గాల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా పోలీసులు చేపట్టిన కమ్యూనిటీ భాగస్వామ్య కార్యక్రమం "సురక్ష మిత్ర" పై భారీ స్థాయి అవగాహన సదస్సు తాండూరులోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రైనీ కలెక్టర్ శ్రీ సచిన్ బసవరాజ్ గుట్టూరు, ఐఏఎస్ గారు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కమ్యూనిటీ వాలంటీర్లు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా గారు మాట్లాడుతూ, ప్రజల భద్రతను కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా సమాజం మొత్తం కలిసి బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సురక్షితమైన సమాజ నిర్మాణానికి ప్రజల చురుకైన భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. "సురక్ష మిత్ర" కార్యక్రమం ద్వారా బాధ్యతాయుతమైన పౌరుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, వారు పోలీసు శాఖతో కలిసి సామాజిక సమస్యలను గుర్తించడం, బలహీన వర్గాలకు సహాయం చేయడం, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.బాల్య వివాహాల నివారణ, మహిళలపై నేరాల అరికట్టడం, సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణ, మానవ అక్రమ రవాణా నిరోధం, రోడ్డు భద్రత మరియు చిన్నారుల రక్షణ వంటి అంశాల్లో సురక్ష మిత్రలు కీలక పాత్ర పోషిస్తారని ఎస్పీ తెలిపారు. ప్రజల అప్రమత్తత, సమయానుకూల సమాచారం వల్ల అనేక ఘటనలను ముందుగానే గుర్తించి నివారించే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు సమాజంలో గౌరవనీయులైన వ్యక్తులను సురక్ష మిత్రలుగా ఎంపిక చేసి వారికి ప్రజా భద్రత, చట్టపరమైన అవగాహన, కమ్యూనిటీ భాగస్వామ్యం అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఇప్పటికే అమలవుతున్న సీసీటీవీ ఆధారిత "రక్షణ నేత్రం" కార్యక్రమానికి సురక్ష మిత్ర కార్యక్రమం పరిపూరకంగా పనిచేస్తుందని ఎస్పీ వివరించారు. సాంకేతికతతో పాటు ప్రజల భాగస్వామ్యం కలిసివస్తే నేరాల నివారణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, ప్రజా సంక్షేమం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రీ సచిన్ బసవరాజ్ గుట్టూరు, ఐఏఎస్ గారు మాట్లాడుతూ, యువత మరియు విద్యార్థులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సురక్ష మిత్ర వంటి కార్యక్రమాలు ప్రజల్లో బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి నీరజ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాజేష్ రెడ్డి కార్యక్రమాన్ని అభినందిస్తూ, దీని విజయవంతమైన అమలుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ శ్రీ నర్సింగ్ యాదయ్య, తాండూరు టౌన్ సీఐ శ్రీ పరమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సురక్ష మిత్ర వాలంటీర్లు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించగా, మహిళలు, చిన్నారులు మరియు బలహీన వర్గాల భద్రత కోసం పోలీసు-ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే జిల్లా వ్యాప్త ఉద్యమానికి ఇది నాంది పలికిందని అధికారులు తెలిపారు.

# మంత్రి సీతక్కకు ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందచేత



**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు శనివారం రోజు విచ్చేసిన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్కని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి తమరు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు పరచాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్లకు మద్దతుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫీల్డ్ అసిస్టెంట్లు అంతా మన పిల్లలే వారికి మనం తప్పకుండా న్యాయం చేయాలి అక్క అంటూ మంత్రికి వివరించడం జరిగింది. మంత్రి స్పందిస్తూ మీ సమస్యలపై గతంలోనే హామీ ఇచ్చాను.మీ సమస్యలన్నింటినీ తొందరలో పరిష్కరించబోతున్నాము. ఈ వారం పది రోజుల్లో మీ ఫీల్డ్ అసిస్టెంట్లని హైదరాబాద్ కు పిలిపించుకుని శుభవార్త చెప్తామని తెలియజేయడం జరిగింది.ఈనాటి కార్యక్రమానికి ముందుండి సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కమిటీ ఐఎన్టీయూసీ సమన్వయంతో ముందుండి నడిపిన యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కమిటీకి మరీ ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లకు స్థానిక యాదిగిరిగుట్ట మండల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్రం,జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్లు.



# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 20:**



శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కర్ణాటక గాత్ర కచేరి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. టెక్సాస్, యుఎస్ నుండి విచ్చేసిన కుమారి శిరీష కోటంరాజు గాత్ర కచేరి అందరిని అలరించింది. అన్నయ్య సంకీర్తనలు, త్యాగరాజ కృతులు , రామదాసు కీర్తనలు ఆలపించి మెప్పించారు. అమ్రితా సింగ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, బ్రహ్మాంజలి, వసంత స్వరజతి, బృందావన నిలయ, ధనశ్రీ తిల్లాన, వచ్చెను అలిమేలు మంగ, అంబాష్టకం, కొలువైతివారంగా సాయి, కుంతలారావాలీ తిల్లాన అంశాలను ప్రదర్శించి కళాకారులూ సాహితి, మోహన, సాత్విక, పర్ణిక, సింధు, రవిక, అమూల్య, షనాయా, గగన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మాదకద్రవ్యాలపై సమాజం ఏకం కావాలి: ఐఎంఏ జగిత్యాల

## యాంటీ డ్రగ్స్ 3కే రన్‌కు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మద్దతు

**జగిత్యాల: మీడియా టుడే :జూన్ 20:**



మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలో విస్తృత అవగాహన కల్పించేందుకు భారతీయ వైద్య సంఘం (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల జూన్ 26, 2026న నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 3కే రన్ ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డా. గూడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, సంయుక్త కార్యదర్శి డా. చింత రమేష్ జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి, యాంటీ డ్రగ్స్ 3కే రన్‌కు హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఐఎంఏ ప్రతినిధులు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను కలెక్టర్‌కు వివరించారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వారి ఆరోగ్యం, విద్య, కుటుంబాలు, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని తెలిపారు.కార్యక్రమాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల సమస్యపై ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం జాతీయ ప్రాధాన్యం కలిగినదని పేర్కొన్నారు. వైద్యులు తమ వృత్తి బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తూ ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం, వైద్యులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.జగిత్యాల పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని తమ మద్దతు తెలియజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు."లివ్ స్ట్రాంగ్ -- స్టే ఫ్రీ, సే నో టు డ్రగ్స్" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐఎంఏ జగిత్యాల శాఖ కోరింది.

# యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తదితర ప్రజాప్రతినిధులు

**మీడియా టుడే, జూన్20/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం,ఆలేరు పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ వేముల వీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్,తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం, తీర్థప్రసాదం అందజేసి వేదాశీర్వచనం చేశారు.తదుపరి యాదగిరిగుట్టలో లబ్ధిదారురాలు వడిగల లావణ్య నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మహిళా సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.తదనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# దమ్మాయిగూడ ఆక్స్ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆర్‌టీఈ చట్టం ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి


**మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు**

**ఎస్.ఉమేష్ కుమార్ అధ్యక్షులు - నో యువర్ రైట్స్ సొసైటీ**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:**

జిల్లా విద్యా అధికారి (ణజూ) గారికి,మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా,తెలంగాణ.ఆర్‌టీఈ చట్టం మరియు భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.
గౌరవనీయులైన మేడమ్ గారికి,కీసర మండలం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని దమ్మాయిగూడ, బలెడ్డి నగర్‌లో ఉన్న ఆక్స్ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహణలో కొన్ని తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నట్లు తెలిసినందున మీ దృష్టికి తీసుకువస్తున్నాను.క్రింది అంశాలపై తక్షణ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను: 1. "ఇంటర్నేషనల్" అనే పదాన్ని అనధికారికంగా ఉపయోగించడంతెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల పేర్ల విషయంలో మార్గదర్శకాలు జారీ చేసింది. తగిన అనుమతులు లేకుండా విద్యార్థులు మరియు తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే విధంగా "ఇంటర్నేషనల్" వంటి పదాలను ఉపయోగించరాదని పేర్కొంది. పాఠశాల "ఇంటర్నేషనల్" అనే పదాన్ని ఉపయోగించేందుకు అవసరమైన అనుమతులు పొందిందా లేదా, అలాగే నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తున్నదా అనే విషయాన్ని దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. 2. విద్య హక్కు చట్టం (ాజు ాూష్, 2009) అమలు చేయకపోవడంవిద్య హక్కు చట్టం, 2009లోని సెక్షన్ 12(1)(ఛ) ప్రకారం, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు తమ ప్రవేశ స్థాయి తరగతుల్లో కనీసం 25% సీట్లను ఆర్థికంగా బలహీన వర్గాలు (జుఔా) మరియు వెనుకబడిన వర్గాల (Disadvantaged Groups) విద్యార్థులకు కేటాయించాలి. Society for Unaided Private Schools of Rajasthan vs Union of India [1]కసులో గౌరవ సుప్రీంకోర్టు ఈ నిబంధన రాజ్యాంగబద్ధమని మరియు వర్తించే అన్ని ప్రైవేట్ పాఠశాలలు దీనిని తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేసింది.అందువల్ల క్రింది అంశాలను ధృవీకరించవలసిందిగా కోరుతున్నాను:ఖ) పాఠశాలలో ప్రవేశ స్థాయి తరగతుల్లో మొత్తం ఎన్ని





సీట్లు ఉన్నాయి?ఎ) RTE చట్టం ప్రకారం 25% కేటాయి ం పులో ఎన్ని సీట్లు రిజర్వ్ చేయ బడ్డాయి?ఎ) గత ఐదు విద్యా సంవత్సరాల్లో EWS/Disad vantaged Group కింద ఎంతవ ంది విద్యార్థులను చేర్చుకున్నారు?ఎ) పాఠశాల ాజు చట్ట నిబంధనలను పూర్తిగా అమలు చేసిందా? 3. పారిశుద్ధ్య మరియు ఆరోగ్య ప్రమాణాల లోపంపాఠశాలలో తగిన పారిశుద్ధ్య సదుపాయాలు లేకపోవచ్చని సమాచారం అందింది. విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత దృష్ట్యా పాఠశాలలో తగిన శుభ్రతా ప్రమాణాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. 4. అగ్నిమాపక భద్రతా ప్రమాణాల అనుసరణ లేకపోవడంపాఠశాల వద్ద చెల్లుబాటు అయ్యే ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ / చీూజ ఉందా లేదా, అలాగే అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు అమలులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులతో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. 5. తనిఖీ మరియు నిబంధనల అమలుపాఠశాలపై సమగ్ర తనిఖీ నిర్వహించి క్రింది అంశాలను ధృవీకరించవలసిందిగా కోరుతున్నాను:గుర్తింపు (Recognition) మరియు అనుబంధ (Affiliation) స్థితి తెలంగాణ విద్యా చట్టాలు మరియు నిబంధనల అనుసరణ ాజు చట్ట నిబంధనల అమలు పారిశుద్ధ్య ధృవీకరణ పత్రం (Sanitation Certificate) చెల్లుబాటు ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ చెల్లుబాటు విద్యార్థుల భద్రత, మౌలిక సదుపాయాలు మరియు ప్రజా ఆరోగ్య ప్రమాణాల అనుసరణవిద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశాలపై తగిన విచారణ జరిపి, లోపాలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా వినమ్రంగా ప్రార్థిస్తున్నాను.ధన్యవాదాలు.

# వర్షాకాల విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు హైడ్రా పూర్తి సన్నద్ధం

**జలవిహార్ సమావేశంలో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 21:**

రాబోయే వర్షాకాలంలో సంభవించే ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు హైడ్రా పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.జలవిహార్‌లో నిర్వహించిన హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ బృందాల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, అడిషనల్ డైరెక్టర్ పాపయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వర్షాకాలంలో తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు హైడ్రా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రతి సందర్భంలో హైడ్రా ముందుండి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతుందని చెప్పారు.హైడ్రాకు అత్యాధునిక యంత్రాలు, భారీ డీ-వాటరింగ్ పంపులు, అత్యవసర స్పందన వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో వర్షాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు.హైడ్రా ఏర్పాటు అనంతరం విపత్తు నిర్వహణ, పట్టణ వరదల నివారణ, చెరువులు, నాలాలు మరియు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడిందని మంత్రి పేర్కొన్నారు. నగర వ్యాప్తంగా గుర్తించిన 913 నీటి నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 51 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు, 300 మాన్సూన్ రెస్పాన్స్ టీమ్‌లు, 889 స్టాటిక్ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చెట్లు కూలిన ఘటనలకు తక్షణ స్పందన కోసం 20 బైక్ క్విక్ రెస్పాన్స్ యూనిట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నీరు వేగంగా తొలగించేందుకు 371 డీ-వాటరింగ్ పంపులను వ్యూహాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా 60 ఫ్లైఓవర్లు, 38 అండర్‌పాస్‌లు, 705 చెరువులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.అమీర్‌పేట్, మైత్రీవనం, మధురానగర్, ప్యారడైజ్--పట్నీ--రసూల్‌పురా నాలా మార్గాల్లో చేపట్టిన పూడిక తొలగింపు, ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ పునరుద్ధరణ పనుల వల్ల వర్షపు నీటి ప్రవాహం మెరుగుపడి వరద ముప్పు గణనీయంగా తగ్గిందని తెలిపారు.ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం, హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, అగ్నిమాపక, వాతావరణ శాఖలు 24 గంటల పాటు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు.ప్రభుత్వ స్థలాలు, చెరువుల రక్షణలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, వర్షపు నీటి నిల్వ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతి కాలనీ, ప్రతి సంస్థలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లడం, నాలాల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.గత ఏడాది జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో హైడ్రా చేపట్టిన డీసిల్టింగ్, నాలాల మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించానని, వాటి ఫలితాలు వర్షాకాలంలో స్పష్టంగా కనిపించాయని మంత్రి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు, హైడ్రా అధికారులు సమన్వయంతో పనిచేసి నగరాన్ని వరదల నుంచి రక్షించాలని సూచించారు.హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే హైడ్రా ప్రధాన బాధ్యత అని పేర్కొన్న మంత్రి, వర్షాకాలాన్ని సురక్షితంగా, సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. హైడ్రా పనితీరును ప్రశంసించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరింత కృషి చేయాలని సూచించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103